News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :255 | ఖమ్మం | ఆదివారం, అక్టోబర్ 18, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad




## న్యాయం కోసం నిలబడండి

- విద్యార్థులకు సీజేఐ సూర్యకాంత్ సూచన
- న్యాయవిద్య పూర్తి చేసుకున్న విద్యార్థులు న్యాయం కోసం నిలబడాలి
- రాజ్యాంగ విలువలను కాపాడాలని
- భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ సూచన
- వృత్తిలో నిజాయతీగా ఉంటూ, ఇతరుల సమస్యలను అర్థం చేసుకోవాలి

# విద్యుత్ డిమాండ్‌పై ప్రత్యేక దృష్టి

- నీరు, విద్యుత్ పొదుపుపై ప్రజల్లో చైతన్యం కల్పించండి!
- యువ కళాకారులకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపు..
- ఎల్‌నినో ప్రభావంతో అక్టోబర్‌లోనే పెరిగిన విద్యుత్ డిమాండ్
- నీరు, విద్యుత్ పొదుపుపై సినీ ప్రముఖులు ప్రచారం చేయాలి
- యువ ఫిల్మ్ మేకర్స్‌కు నగదు ప్రోత్సాహకాలు, జ్ఞాపికల ప్రదానం
- ప్రతిభ ఉంటే యువతను ఆపలేరు: ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు

ప్రజల్లోకి బలమైన సందేశం తీసుకెళ్లాలి



హైదరాబాద్

నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించడంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు యువ కళాకారులు ముందుకు రావాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. సమాజంలో ప్రజలకు చేరువయ్యేలా సందేశాలను అందించడంలో సినీ పరిశ్రమకు, యువ దర్శకులకు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు విశేషమైన అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వాతావరణ మార్పుల

వివరాలు 2లో..



## ఫిబ్రవరి నెలలోనే వేసవి పరిస్థితులు

- ఎల్‌నినో తెచ్చిన ముప్పు
- ఫిబ్రవరిలోనే వేసవి ప్రారంభం!
- ఎల్‌నినో ప్రభావంతో శీతాకాలం కూడా అధిక ఉష్ణోగ్రతలతో ఎండాకాలంగా మారనుందని క్లైమేట్ ట్రెండ్స్ నివేదిక వెల్లడి
- 1901 తర్వాత అత్యంత వేడినెలగా 2026 ఆగస్టు రికార్డు సృష్టించింది.
- ఎల్‌నినో ప్రభావంతో ముందుగానే వేసవి ప్రారంభం

హైదరాబాద్

ఎల్‌నినో ప్రభావంతో శీతాకాలం కూడా అధిక ఉష్ణోగ్రతలతో ఎండాకాలంగా మారనుందని క్లైమేట్ ట్రెండ్స్ అధ్యయన నివేదిక వెల్లడించింది. అలాగే 1901 తర్వాత అత్యంత వేడి నెలగా 2026 ఆగస్టు రికార్డు సృష్టించింది. ఎల్‌నినో ప్రభావంతో పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా ఫిబ్రవరి నెలలోనే వేసవి పరిస్థితులు తలెత్తుతాయని క్లైమేట్ ట్రెండ్స్ సంస్థ నివేదించింది. 1950 తర్వాత భారతదేశానికి ప్రస్తుత ఎల్‌నినో అత్యంత తీవ్రమైన ముప్పుగా పరిణమించిందని, ఇప్పటికే వర్షపాత

వివరాలు 2లో..



## సీఆర్పీఎఫ్ జవాన్లకు గుడ్ న్యూస్

- సీఆర్పీఎఫ్‌లో లాన్స్ నాయక్, నాయక్ ర్యాంకుల పునరుద్ధరణకు యోచన
- జవాన్ల పదోన్నతుల్లో జాప్యాన్ని తగ్గించేందుకు కీలక ప్రతిపాదన
- దాదాపు 30 ఏళ్ల క్రితం రద్దయిన ర్యాంకులను మళ్లీ తెచ్చేందుకు కసరత్తు
- త్వరలో దళంలో చేరనున్న అగ్నివీరులకు లబ్ధి చేకూర్చే అవకాశం
- దేశవ్యాప్తంగా సైనిక్ సమ్మేళన్ల ద్వారా అభిప్రాయ సేకరణకు ఆదేశం

## యూపీ, ఉత్తరాఖండ్‌లో బీజేపీ వ్యూహం

- యోగి ఆదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామికే మళ్లీ పగ్గాలు!
- యూపీ, ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ నాయకత్వంపై స్పష్టత
- యోగి ఆదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామి సారథ్యంలోనే బరిలోకి
- నాయకత్వ మార్పు ఉంటుందన్న ఊహాగానాలకు చెక్ పెట్టిన అధిష్ఠానం
- లోక్‌సభ ఫలితాల తర్వాత యూపీ నాయకత్వంపై ప్రత్యేక దృష్టి
- త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుందని సమాచారం



## హనుమకొండలో ఐటీ టవర్స్



- శుభవార్త చెప్పిన మంత్రి శ్రీధర్ బాబు
- హనుమకొండ ప్రజలకు మంత్రి శ్రీధర్ బాబు శుభవార్త
- హన్మకొండలో ఐటీ టవర్స్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటన
- తాజాగా హనుమకొండలో మంత్రి పర్యటించారు
- ఈ సందర్భంగా టీ స్టాల్ దగ్గర టీ తాగుతూ యువకులతో ముచ్చట

హైదరాబాద్

ఫిట్‌నెస్‌పై అవగాహన కల్పించడంతో పాటు మత్తుకు దూరంగా ఉండాలని పిలుపునిస్తూ హనుమకొండలో నిర్వహించిన మారథాన్‌లో ఓరుగల్లు ప్రజలు వేల సంఖ్యలో పాల్గొన్నారు. నాయిని విశాల్ ట్రస్ట్ చైర్మన్ మీనా నాయిని రాజేందర్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఈ మారథాన్‌లో మంత్రి శ్రీధర్ బాబు, పలువురు ముఖ్యనేతలు పాల్గొన్నారు. యువతతో కలిసి రన్నింగ్‌లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు.. బాలసముద్రంలో ఓ టీస్టాల్ వద్ద ఆగి సరదాగా గడిపారు. టీ తాగుతూ సెల్ఫీలు దిగి సందడి చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు

వివరాలు 2లో..



## బలూచిస్థాన్‌లో ఉద్రిక్తత

- బలూచిస్థాన్‌లో 20 మంది పోలీస్ రిక్రూట్‌లను అపహరించిన సాయుధులు
- ఇది బలోచ్ వేర్పాటువాదుల పనేనని అనుమానం
- రాష్ట్రంలో బలవంతపు అదృశ్యాలు, కస్టడీ మరణాలపై తీవ్ర ఆరోపణలు
- పాక్ భద్రతా బలగాల ఆధీనంలో పలువురు టీచర్ల మృతి చెందినట్లు ఆరోపణలు
- మస్తుంగ్ జిల్లాలో గాలింపు చర్యలు ముమ్మరం చేసిన పాక్ సైన్యం

# బ్యారేజీల మరమ్మతుపై తర్జనభర్జన!

- కాళేశ్వరం బ్యారేజీల మరమ్మతులు
- పాత గుత్తేదారులకే ఇవ్వాలా?
- కొత్త టెండర్‌ని పిలవాలా?
- కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతుల అంశంలో అధికారులు తర్జనభర్జనలు
- తొలుత రూ.2500 కోట్ల ఖర్చువతుందని తొలుత అంచనా
- అయితే ఇంకా ఎక్కువే వ్యయమయ్యే అవకాశముందని ప్రస్తుతం భావిస్తున్నారు



హైదరాబాద్

కాళేశ్వరం బ్యారేజీల మరమ్మతుల పనులు పాత గుత్తేదారులకే ఇవ్వాలా? లేక టెండర్ ప్రక్రియ ద్వారా అప్పగించాలా? అన్నదానిపై నీటిపారుదల శాఖ తర్జనభర్జనలు పడుతోంది. ఓ వైపు పాత గుత్తేదారులతో చర్చలు జరుపుతున్నా, మరోవైపు మంత్రివర్గం ఎలాంటి నిర్ణయం తీసుకొంటుందో అన్న ఆందోళనలో ఉంది. మేడిగడ్డ పునరుద్ధరణతో సహా మూడు బ్యారేజీల మరమ్మతులకు సుమారు రూ.2500 కోట్లు వ్యయమయ్యే అవకాశం ఉందని మొదట తాత్కాలికంగా అంచనా వేసినా, తాజాగా ఇంకా ఎక్కువ కావొచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రాజెక్టు మరమ్మతులకు సంబంధించి డిజైన్లు, డ్రాయింగ్స్ పూర్తయితే కానీ అంచనాలపై స్పష్టత వచ్చే అవకాశం లేదు. తాజా ధరలతో అంచనాలు తయారు చేయాల్సి ఉంది. కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణ అంచనా ఖర్చులో 50-60 శాతానికి పైగా ఖర్చయ్యే పునరుద్ధరణ పనులను టెండర్? లేకుండా నామినేషన్?పై ఇస్తే వచ్చే సమస్యలను కూడా నీటిపారుదల శాఖ పరిశీలిస్తోంది. పైగా సిఫార్సుల ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉన్న, ప్రభుత్వంపై కోర్టుకెళ్లిన వారికి ఇస్తే ఏమైనా ఇబ్బందులు వస్తాయా అని కూడా

వివరాలు 2లో..



## ఆన్‌లైన్ గేమింగ్ ముఠా గుట్టురట్టు

- హైదరాబాద్‌లోనూ ఈడీ మెరుపుదాడులు...
- హైదరాబాద్ సహా ఐదు నగరాల్లో ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠాలపై ఈడీ దాడులు
- అక్టోబర్ 13న 20 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించిన అధికారులు
- దుబాయ్ కేంద్రంగా బెట్టింగ్ సిండికేట్ కార్యకలాపాలు సాగుతున్నట్లు గుర్తింపు
- షెల్ కంపెనీలు, క్రిప్టో కరెన్సీ ద్వారా నిధులను విదేశాలకు తరలిస్తున్నట్లు వెల్లడి
- కేసుతో సంబంధం ఉన్న పలు బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసిన ఈడీ

# ఫిబ్రవరి నెలలోనే వేసవి పరిస్థితులు

-మొదటిపేజీ తరువాయి

లోటు నమోదవుతుండగా, వెచ్చని శీతాకాలంతో రబీ పంటలపై తీవ్ర ఒత్తిడి పడే అవకాశం ఉందని తెలిపింది. నేలలో తేమ తగ్గడం, భూగర్భ జలాలు పడిపోవడం, రిజర్వాయర్లలో నీరు అడుగంటిపోవడం కారణంగా రాబోయే రబీ పంటలతో పాటు ఆ తర్వాత వచ్చే వేసవి పంటలకు కూడా ముప్పు వాటిల్లుతుందని పేర్కొంది. అయితే ఇప్పటికే వరి, చెరకు, పత్తి వంటి పంటల సాగులో గణనీయంగా లోటు కనిపిస్తోంది.



### అత్యంత వేడి నెలగా ఆగస్టు 2026

'భారత్‌పై ఎల్‌నినో ముప్పేట ముప్పు' పేరిట క్లైమేట్ ట్రెండ్స్ సంస్థ అధ్యయన నివేదికను శుక్రవారం విడుదల చేసింది. ఇందులో ఎల్‌నినోకు తోడుగా వాతావరణ మార్పులు, గ్లోబల్ వార్మింగ్ కలిసి ఉష్ణోగ్రతలను గణనీయంగా పెంచడంతోపాటు నీటి సంక్షోభం మరింత తీవ్రంగా మారే అవకాశం ఉందని హెచ్చరించింది. 2024లో నమోదైన రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలను 2026-27 ఏడాది తిరిగి రాస్తుందని తెలిపింది. ఈ ఏడాది చివరి నాటికి ఎల్?నినో గరిష్ఠ స్థాయికి చేరుకుంటుందని, దీని ప్రభావం 2027లోనూ కొనసాగుతుందని నివేదిక వెల్లడించింది. అంతేకాకుండా 1901 తర్వాత 2026 ఆగస్టు అత్యంత వేడి నెలగా నిలిచిందని పేర్కొంది.

### దేశంలో 44 శాతం జిల్లాలో అత్యంత లోటు వర్షాలు

నైరుతి రుతుపవనాలు గత పదేళ్లలో ఎన్నడూ లేనంత బలహీనంగా ఉన్నాయి. దీంతో 13 శాతం లోటు వర్షపాతం నమోదైంది. ఇక దేశవ్యాప్తంగా 44 శాతం జిల్లాల్లో అత్యంత లోటు ఏర్పడింది. వర్షాభావంతోపాటు సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కావడం వల్ల వడగాల్పుల తీవ్రత పెరుగుతోంది. ఈ అధిక ఉష్ణోగ్రతలు మానవుల ఆరోగ్యం, పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్, మహారాష్ట్రలో కరవు పరిస్థితులు తలెత్తాయి.

ఎల్‌నినోతో వరి, గోధుమ, పత్తి, చెరకు వంటి పంటలపైనే కాకుండా జలవిద్యుత్ ఉత్పత్తికి కూడా తీవ్ర అంతరాయం కలుగుతోంది. వ్యవసాయ మంత్రిత్వ శాఖ 2026-27 సంవత్సరానికి ఆహార ధాన్యాల ఉత్పత్తి లక్ష్యాన్ని 373.93 మిలియన్ టన్నులుగా నిర్ణయించింది. ఇది ముందు సంవత్సరంతో పోలిస్తే 2.63 మిలియన్ టన్నులు తక్కువ.

### 1901 తర్వాత అత్యంత తీవ్రంగా

ఎల్‌నినోతో దేశంలో వర్షపాతంపై ప్రధానంగా ఆధారపడే దక్షిణ ద్వీపకల్పం, తూర్పు-ఈశాన్య ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. తూర్పు-ఈశాన్య ప్రాంతాల్లో 1901 తర్వాత అత్యంత కనిష్ఠ వర్షపాతం నమోదైంది. గత పదేళ్లలో తొమ్మిదేళ్లు ఈ ప్రాంతాల్లో ప్రతికూల వర్షపాత పరిస్థితులే ఉంటున్నాయి. ఇక దక్షిణ ద్వీపకల్పంలో సాధారణ వర్షపాతం 716 మిల్లీమీటర్లు కాగా 542 మిల్లీమీటర్లు మాత్రమే నమోదైంది. ఇది 1901 తర్వాత నమోదైన నాలుగో అత్యల్ప వర్షపాతం. ఈ ప్రాంతంలో 1918లో 435.8 మిల్లీమీటర్ల అత్యంత తక్కువ వర్షాపాతం నమోదైంది. ప్రస్తుతం తెలంగాణలో 18 శాతం, కర్ణాటకలో 30 శాతం, కేరళలో 28 శాతం, ఏపీలో 25 శాతం, తమిళనాడులో 20 శాతంగా వర్షపాత లోటు ఉంది. రాయలసీమ ప్రాంతంలో ఈ లోటు 40 శాతంకాగా కర్ణాటకలోని రామనగర జిల్లాలో ఏకంగా 91 శాతం లోటు నెలకొంది.

### ఈ మూడు పంటలపై అధిక ప్రభావం

ఎల్‌నినో ప్రభావం ముఖ్యంగా మూడు పంటలపై తీవ్రంగా చూపుతోంది. తెలంగాణతో సహా పలు రాష్ట్రాల్లో సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో అక్టోబర్ 5 నాటికి అందిన గణాంకాల ప్రకారం వరి, చెరకు, పత్తి సాగు విస్తీర్ణం తగ్గింది. 2025-26 కంటే పప్పుధాన్యాలు, నూనెగింజల సాగు పెరిగింది. దీంతో తక్కువ వర్షపాతాన్ని తట్టుకోగల ప్రత్యామ్నాయ పంటలపై రైతులు మొగ్గు చూపారని తెలుస్తోంది. ముఖ్యంగా వరి సాగు విస్తీర్ణంలో భారీ తగ్గుదల నమోదైంది. తెలంగాణలో 4.26 లక్షల హెక్టార్లు తగ్గింది.

## ఎల్ నినో దెబ్బ.. అందని ద్రాక్షగా మారిన సీతాఫలం..

# మార్కెట్‌లో కనిపించని జాడ

శీతాకాలం ప్రారంభమైందంటే చాలు పల్లె గుట్టల్లో, రోడ్ల వెంట, మార్కెట్లలో సీతాఫలాలు కళకళలాడేవి. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. సీతాఫలం సామాన్యులకు అందని ద్రాక్షలా మారిపోయింది. చలికాలం మొదలై దాదాపు నెల కావస్తున్నా ఇంకా మార్కెట్లో సీతాఫలాల జాడ మాత్రం కనిపించడం లేదు. ఇందుకు ప్రధాన కారణం కాపు తగ్గిపోవడం. అవును, ఎల్‌నీనో ప్రభావంతో వర్షాలు లేక, అధిక ఉష్ణోగ్రతల కారణంగా చెట్లకు పట్టిన పూత పిందె దశకు కూడా రాకముందే వాడిపోతోంది.



దీనివల్ల దిగుబడి చాలా వరకు తగ్గిపోయింది. దానికి తోడు చాలా ప్రాంతాల్లో అభివృద్ధి పేరుతో సహజంగా పెరిగే చెట్లను నరికివేయడంతో సీతాఫలాల దిగుబడి మరింత పడిపోయింది. కొన్ని ప్రాంతాల్లో మాత్రమే సీతాఫలాల సాగు కొనసాగుతోంది. అయితే అక్కడి నుంచి మార్కెట్‌కు వచ్చే పండ్లకు కూడా డిమాండ్ భారీగా పెరిగిపోయింది. సరఫరా తగ్గి డిమాండ్ పెరగడంతో ప్రస్తుతం మార్కెట్లో సీతాఫలాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. హైదరాబాద్‌లో ఒక్కో పండు నాణ్యతను బట్టి రూ.30 నుంచి రూ.50 వరకు పలుకుతోంది. దీంతో సామాన్యులు వీటిని కొనేందుకు ధైర్యం చేయలేకపోతున్నారు.

### పూత దశలోనే దెబ్బ

సాధారణంగా వర్షాకాలంలో కురిసే వర్షాల వల్ల భూమిలో తేమ పెరిగి, శీతాకాలం నాటి పరిస్థితులకు అనుగుణంగా సీతాఫలాల దిగుబడి ఉంటుంది. ఇవి ఎక్కువగా కాయాలంటే వర్షంతో పాటు నేలలో తేమ కూడా చాలా అవసరం. కానీ గడిచిన వర్షాకాల సీజన్‌లో వర్షాలు లేకపోవడంతో పాటు ఉష్ణోగ్రతలు కూడా భారీగా పెరగడంతో చెట్టుకు పూసిన పూత పిందె దశకు చేరకుండానే నేలరాలిపోతోంది. కొన్ని చెట్లు ఈ దశను దాటి కాయ వరకు వచ్చినా, ఆ తర్వాత ఎండిపోయి రాలిపోతున్నాయి. దీనివల్ల సాధారణంగా చెట్టుకు 50-60 వరకు కనిపించాల్సిన కాయలు ఇప్పుడు పూర్తిగా తగ్గిపోయాయి.

### ఇది కూడా ప్రధాన కారణం..

సీతాఫలాల లభ్యత తగ్గడానికి కేవలం వాతావరణ పరిస్థితులు మాత్రమే కారణం కాదు. సీతాఫలం చెట్లు ఎక్కువగా పెరిగే ప్రాంతాలను అభివృద్ధి పేరుతో చదును చేసి వెంచర్లు వేయడం, కళాశాలలు, భవనాలు నిర్మించడం కూడా వాటి ఉత్పత్తికి ఆటంకంగా మారింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో సీతాఫలాల లభ్యత మరింత తగ్గిపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# విద్యుత్ డిమాండ్‌పై ప్రత్యేక దృష్టి

-మొదటిపేజీ తరువాయి

ప్రభావం కనిపిస్తున్న వేళ నీరు, విద్యుత్ వంటి కీలక వనరులను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్' అవార్డుల ప్రదానోత్సవానికి భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా యువ కళాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రజల్లో సామాజిక బాధ్యతను పెంపొందించే అంశాలపై లఘుచిత్రాలు, పాటలు, ఇతర సృజనాత్మక కార్యక్ర మాల ద్వారా చైతన్యం తీసుకురావాలని కోరారు. ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంతో అక్టోబర్ నెలలోనే విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగిందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సాధా రణంగా వాతావరణ పరిస్థితులను బట్టి విద్యుత్ వినియో గంలో మార్పులు చోటుచేసుకుంటాయని, అవసరాలకు అనుగుణంగా విద్యుత్‌ను వినియోగించుకోవడం తోపాటు అనవసర వాడకాన్ని తగ్గించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. ఇంటి నుంచి కార్యాలయం వరకు విద్యుత్ వృథాను అరికట్టేలా ప్రజలు అలవాట్లు మార్చుకోవాలని పిలుపునిచ్చారు. అవసరం లేని సమయంలో లైట్లు, ఫ్యాన్లు, ఇతర విద్యుత్ పరికరాలను ఆఫ్ చేయడం, విద్యుత్ ఆదా చేసే పరికరాలను వినియోగించడం వంటి చిన్నచిన్న చర్యలు కూడా సమిష్టిగా పెద్ద ప్రయోజనాన్ని అందిస్తాయని వివరించారు. నీటి విషయంలోనూ వృథాను అరికట్టి, అందుబాటులో ఉన్న వనరులను భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని వినియోగించుకోవాలని సూచించారు.

### ప్రజల్లోకి బలమైన సందేశం తీసుకెళ్లాలి

సినిమాలు, లఘుచిత్రాలు, పాటలు ప్రజలపై ప్రభావం చూపే శక్తివంతమైన మాధ్యమాలని ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా యువత రూపొందించే సృజనాత్మక కంటెంట్ ద్వారా సామాజిక అంశాలను సులభంగా ప్రజల్లోకి తీసుకెళ్లవచ్చన్నారు. నీటి సంరక్షణ, విద్యుత్ పొదుపు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను కథాంశాలుగా తీసుకుని ప్రజలకు అర్థమయ్యే రీతిలో రూపొందించాలని యువ ఫిల్మ్ మేకర్స్‌కు సూచించారు. తెలుగు సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు, యువ కథానాయకులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములై ప్రజలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ప్రముఖులు ఇచ్చే సందేశాలకు విస్తృత ప్రచారం లభించే అవకాశం ఉన్నందున, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై వారు తమ వంతు కృషి చేయాలని పేర్కొన్నారు.

### ప్రతిభావంతులకు ప్రోత్సాహం

ఎఫ్‌డీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్' పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఔత్సాహిక దర్శకులు, కళాకారులను ఈ సందర్భంగా సత్కరించారు. లఘుచిత్రాలతోపాటు ప్రభుత్వ పథకాలపై రూపొందించిన పాటల విభాగాల్లో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన విజేతలకు నగదు ప్రోత్సాహకాలు, జ్ఞాపికలను అందజేశారు. యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, వారికి తగిన గుర్తింపు కల్పించడమే ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన యువ దర్శకులను కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు అభినందించారు. కొత్త ఆలోచనలతో ముందుకు వస్తున్న యువతకు సరైన వేదికలు లభిస్తే వారు మరింత ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. సామాజిక అంశాలను వినూత్నంగా తెరకెక్కించడం ద్వారా సమాజంలో సానుకూల మార్పులకు దోహదపడవచ్చని పేర్కొన్నారు.

### యువతకు అండగా నిలుస్తాం: దిల్ రాజు

ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు మాట్లాడుతూ.. ప్రతిభ ఉన్న యువతను ఎవరూ ఆపలేరని అన్నారు. తమ ఆలోచనలను సృజనాత్మకంగా ఆవిష్కరించేందుకు యువ కళాకారులు నిరంతరం ప్రయత్నించాలని సూచించారు. కొత్తవారికి అవకాశాలు కల్పించడం, వారి ప్రతిభను గుర్తించడం సినీ రంగ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఇటువంటి పోటీలు యువ దర్శకుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతోపాటు, భవిష్యత్తులో మరిన్ని మంచి చిత్రాలు రూపొందించేందుకు ప్రేరణనిస్తాయని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి పిలుపు మేరకు స్పందించిన యువ కథానాయకుడు విజయ్ దేవరకొండను భట్టి విక్రమార్క ఈ సందర్భంగా అభినందించారు. సామాజిక బాధ్యతతో కూడిన కార్యక్రమాల్లో సినీ ప్రముఖులు భాగస్వాములు కావడం అభినందనీయమని పేర్కొన్నారు.

### సందడిగా అవార్డుల వేడుక

శిల్పకళా వేదికలో జరిగిన ఈ కార్యక్రమం కళాకారులు, సినీ ప్రముఖుల సమక్షంలో ఉత్సాహంగా సాగింది. 'క్రేజీ కల్యాణం' చిత్ర బృందం హాజరై వేడుకలో సందడి చేసింది. యువ ఫిల్మ్ మేకర్స్ తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఈ కార్యక్రమం ఒక మంచి వేదికగా నిలిచింది. నీరు, విద్యుత్ పొదుపు వంటి ప్రజా ప్రయోజన అంశాలను కళారూపాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న సందేశంతో కార్యక్రమం ముగిసింది. యువ కళాకారులు తమ సృజనాత్మకతను కేవలం వినోదానికే పరిమితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడే సందేశాలను అందించేందుకు కూడా వినియోగించాలని ఈ సందర్భంగా వక్తలు పిలుపునిచ్చారు.

## బ్యారేజీల మరమ్మతుపై తర్జనభర్జన!

-మొదటిపేజీ తరువాయి

ఆలోచిస్తోంది. నిర్మాణం చేసిన సంస్థలకే ఇవ్వడం వల్ల అన్నింటిపై అవగాహన ఉంటుందనే అభిప్రాయాన్ని కొందరు ఇంజినీర్లు వ్యక్తం చేస్తున్నారు.

### మరమ్మతుల ఖర్చులన్నీ భరించేది ఎవరు?

మేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్ కుంగిన ఘటనపై విచారణ జరిపిన విజిలెన్స్ అండ్‌ఎన్‌ఫోర్స్‌మెంట్, నిర్మాణ సంస్థ ఎల్‌అండ్‌టీపై క్రిమినల్ చర్యకు సిఫార్సు చేయడంతోపాటు పునరుద్ధరణకు అయ్యే ఖర్చును కూడా సంస్థే భరించాలని నివేదికలో పేర్కొంది. బ్యారేజీ మరమ్మతు ఖర్చుని నిర్మాణ సంస్థే భరించాలని, లేదంటే ప్రభుత్వం వ్యయం చేసి నిర్మాణ సంస్థ నుంచి వసూలు చేయాలని జస్టిస్? పీసీ ఘోష్? కమిషన్? కూడా సిఫార్సు చేసింది. ఈ సంస్థకు పని పూర్తయినట్లు ఇచ్చిన ధ్రువీకరణ పత్రాన్ని ప్రభుత్వం రద్దు చేయడంతోపాటు విచారణకు ఆదేశించింది.ఏడో బ్లాక్? దెబ్బతిన్నప్పుడు పునరుద్ధరణ బాధ్యత తమదే అని పేర్కొన్న ఎల్? అండ్? టీ, తర్వాత నిర్మాణం పూర్తయి వినియోగం కూడా జరిగిందని, ఈ బాధ్యత తమది కాదని పేర్కొంది. పెండింగ్?లో ఉన్న రూ.470 కోట్ల తుది బిల్లును చెల్లించాలని కూడా కోరింది. నిర్వహణ సమయంలోనే ప్రాజెక్టుకు మరమ్మతుల గురించి నోటీసులు ఇచ్చినా పట్టించుకోలేదని, అప్పుడు పట్టించుకొని ఉంటే బ్యారేజీకి ఇంత తీవ్ర నష్టం జరిగేది కాదని ఇంజినీర్లు చెబుతున్నారు. డిఫెక్ట్? లయబిలిటీ పీరియడ్?లోనే ఉన్నందున గత ఒప్పందంలో తెలిపిన పనులకు మరమ్మతుల బాధ్యత ఈ సంస్థదేనని, అదనంగా పనులు చేయాల్సి వస్తే ప్రభుత్వం భరించాల్సి ఉంటుందని ఇంజినీరింగ్ వర్గాలు పేర్కొంటున్నాయి.

### తుది నిర్ణయం మంత్రివర్గంపై ఆధారపడి ఉంది

అన్నారం బ్యారేజీలో నిర్మాణ సంస్థ అఫ్కాన్స్‌కు డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్ పూర్తయింది. ఈ సంస్థకు తుది బిల్లు రూ.170 కోట్లు పెండింగ్‌లో ఉంది. ఈ మొత్తం చెల్లించాలంటూ సంస్థ నోటీసు ఇవ్వడమే కాకుండా ప్రభుత్వంపై కోర్టుకు వెళ్లింది. సుందిళ్ల బ్యారేజీలో మాత్రం డిఫెక్ట్? లయబిలిటీ పీరియడ్? ఇంకా ఉన్నట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. దీనివల్ల బ్యారేజీ నిర్మాణం చేసిన నవయుగకే అదనపు పనులు అప్పగించాల్సి ఉంటుందని నీటిపారుదల శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. కానీ తుది నిర్ణయం మంత్రివర్గంపై ఆధారపడి ఉంటుందని, పలు ప్రత్యామ్నాయాలతో ప్రతిపాదనలు తయారు చేస్తున్నామని నీటిపారుదల శాఖకు చెందిన ఓ ఉన్నతాధికారి తెలిపారు.

## హనుమకొండలో ఐటీ టవర్స్



-మొదటిపేజీ తరువాయి

ఓరుగల్లు ప్రజలకు శుభవార్త తెలిపారు. త్వరలో హనుమకొండలో ఐటి టవర్స్ నిర్మిస్తామని ప్రకటించారు. హనుమకొండ హాఫ్ మారథాన్ రన్‌తో సందడిగా మారింది. హయగ్రీవచారి మైదానం నుండి 5 కి.మీ, 10 కి.మీ, 21 కి.మీ మారథాన్ రన్ నిర్వహించారు. వరంగల్ పచ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తన తనయుడు విశాల్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మారథాన్ లో వేలాదిమంది యువత, విద్యావంతులు, ఉద్యోగులు, వైద్యులు, క్రీడాకారులు, వికలాంగులు కూడా పాల్గొన్నారు. హయగ్రీవచారి మైదానం లో మారథాన్ రన్ ను మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా యువతకు చక్కటి సందేశం ఇచ్చిన మంత్రి.. ఓరుగల్లు ప్రజలకు తీపి కబురు చెప్పారు. త్వరలో హనుమకొండలో ఐటి టవర్స్ నిర్మిస్తామని ప్రకటించారు

అనంతరం హనుమకొండలో ఆసక్తికర దృశ్యం చోటుచేసుకుంది. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్థానిక టీ దుకాణం వద్ద ఆగి టీ తాగుతూ సందడి చేశారు. నిత్యం ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలతో బిజీగా ఉండే ప్రజాప్రతినిధులు ఇలా రోడ్డుపక్కన సాధారణ టీ స్టాల్ వద్ద కనిపించడంతో ఆ దృశ్యం ఆసక్తిని రేకెత్తించింది. హాఫ్ మారథాన్ ఉత్సాహం మధ్య టీ కప్పుతో కాసేపు సరదాగా గడిపిన నేతల దృశ్యం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది

## భవన నిర్మాణ పనులకు తాగునీరు వాడొద్దు

## మున్సిపల్ కమిషనర్ల కీలక నిర్ణయం



హైదరాబాద్ నగరంలో తాగునీటి కొరతను నివారించడానికి మూడు మున్సిపల్ కార్పొరేషన్లు ముందస్తు చర్యలు చేపట్టాయి. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిని పర్యవేక్షిస్తున్న కమిషనర్ జి. సృజన, కఠినమైన నిబంధనలను అమలు చేయడానికి శుక్రవారం కీలక ఆదేశాలు జారీ చేశారు. నీటి పొదుపు చర్యలను తప్పనిసరిగా పాటించాలని నిర్మాణ సంస్థలకు నోటీసులు జారీ చేయాలని, అలాగే ప్రైవేట్ మురుగునీటి శుద్ధి కర్మాగారాల (ఎస్‌టీపీల) కార్యాచరణ సామర్థ్యాన్ని అంచనా వేయడానికి తనిఖీలు నిర్వహించాలని ఆమె పట్టణ ప్రణాళిక విభాగాన్ని ఆదేశించారు. అదేవిధంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) కమిషనర్ ఆర్.వి. కర్ణన్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి కూడా నీటి సంరక్షణ చర్యలను ప్రారంభించారు. గేటెడ్ కమ్యూనిటీలలో 339 మురుగునీటి శుద్ధి కర్మాగారాలను గుర్తించాం. పట్టణ ప్రణాళిక అధికారులు వాటన్నింటినీ తనిఖీ చేసి, వాటి కార్యాచరణ స్థితిని అంచనా వేస్తారు. అవి పనిచేయకపోతే జరిమానాలు విధిస్తాం. ఈ గేటెడ్ కమ్యూనిటీలలోని పార్కులు, పచ్చదనం నిర్వహణకు ఏ నీటిని ఉపయోగిస్తున్నారనే వివారాలు నమోదు చేస్తాం

### మున్సిపల్ కార్పొరేషన్ల నిర్ణయాలు ఇవే

తాగునీటిని వాహనాలు కడగడానికి, ఇంటి ఆవరణ శుభ్రం చేయడానికి లేదా రోడ్లపై నీళ్లు చల్లడానికి ఉపయోగించే వారిపై జరిమానాలు విధించాలని నిర్ణయించారు. బహుళ అంతస్తుల నిర్మాణ ప్రాజెక్టులు, ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి మున్సిపల్ నీరు లేదా బోరు నీళ్ల వినియోగాన్ని నిలిపివేయాలి. పార్కులు, రోడ్డు మధ్య భాగాలు ఫుట్‌పాత్‌ల వెంబడి ఉన్న చెట్లకు పునర్వినియోగించిన నీటిని మాత్రమే ఉపయోగించేలా చూడాలని కమిషనర్లు పార్కుల విభాగాన్ని ఆదేశించారు. బిల్డర్లు, కాంట్రాక్టర్లు, గేటెడ్ కమ్యూనిటీలు తమ నిర్మాణ పనులకు, పచ్చదనం నిర్వహణకు మురుగునీటి శుద్ధి కర్మాగారాల(ఎస్టీపీపీ)ల నీటిని తీసుకోవలసి ఉంటుంది. ఈ నిబంధన మున్సిపల్ కార్పొరేషన్లు ఆధ్వర్యంలోని అన్ని సంస్థలకు కూడా వర్తిస్తుంది. వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో దశలవారీగా ఇంకుడు గుంతలు తవ్వాలి.

# బోత్‌లో సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు

- రైతుల కోసం సోయాబీన్ కొనుగోలు కేంద్రం ప్రారంభం



సికె.న్యూస్.బోథ్బోత్: ఈ రోజు బోత్ మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో తెలంగాణ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారు ప్రారంభించారు.
ఈ సందర్భంగా రైతులు తమ సోయాబీన్ పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించుకోవాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ మార్కెట్ అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బస్వాపురంలో పంట మార్పిడిపై రైతులకు అవగాహన

- యాసంగిలో రైతులు ఆరుతడి పంటలే వేయాలి
- మండల వ్యవసాయ శాఖ అధికారి సతీష్



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని,ఎల్ నినో ప్రభావంతో నీటి కొరత నేపథ్యంలో పంట మార్పిడిపై చింతకాని మండల వ్యవసాయాధికారి పి.సతీష్ ఆధ్వర్యంలో బస్వాపురం గ్రామంలో రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో వరి సాగు చేయవద్దని, నీటిని ఆదా చేసే ప్రత్యామ్నాయ పంటలైన పెసర, మినుము, జొన్న, సజ్జ, రాగులు వంటి చిరుధాన్యాల పంటలు సాగు చేయడం వల్ల తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందవచ్చని సూచించారు.
స్థిరమైన వ్యవసాయం దిశగా రైతులు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి బస్వాపురం సర్పంచ్, ఆవుల నరసింహారావు ఏఈఓ అయేష .పలువురు రైతులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపిల్లలకు వరం కల్యాణ లక్ష్మి పథకం -- బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

- కేసీఆర్ ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి పథకం పేద కుటుంబాల్లో ఆనందం నింపింది: ఎమ్మెల్యే అనిల్ జాదవ్




సికె.న్యూస్. బీంపూర్:భీంపూర్: పేదింటి ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే కల్యాణ లక్ష్మి పథకం పేద కుటుంబాలకు ఒక వరమని గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) గారు ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా ఎంతోమంది పేద కుటుంబాల కళ్లల్లో ఆనందం నిండిందని పేర్కొన్నారు.
ఈ రోజు భీంపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారు ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, పేదింటి ఆడపిల్లల వివాహ సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురుకాకుండా కల్యాణ లక్ష్మి పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కేసీఆర్ గారు ప్రవేశపెట్టిన ఈ పథకం అనేక కుటుంబాలకు అండగా నిలిచిందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్‌లో చిన్నారుల కన్నీళ్లు తుడిచిన రాథోడ్ బాపురావ్



- నాగమణికి ఆర్థిక సాయం.. మీకు అండగా ఉంటా.. మీ ఇంటికి కూడా వస్తా
- వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిపై ఆరా
- పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించడమే టీఆర్ఎస్ లక్ష్యం

సికె.న్యూస్. ప్రతినిధి అదిలాబాద్:ఆదిలాబాద్ : తల్లిదండ్రులను కోల్పోయి కష్టాల్లో ఉన్న అక్కాచెల్లెళ్లకు అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని లిబోథ్ మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ బాపూరావు అన్నారు. రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆత్రం నాగమణిని పరామర్శించి వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సాయం అందించారు. చెల్లి ఆరోగ్య పరిస్థితిని చూసి లికన్నీటిపర్యంతమైన అక్క జల్దేవిని ఓదార్చారు. 'మీకు అండగా ఉంటా.. ధైర్యంగా ఉండండి.. మీ ఇంటికి కూడా వస్తా.. మీకు ఏ కష్టం వచ్చినా నాకు చెప్పండి' అంటూ భరోసా ఇచ్చారు.

**చిన్నారుల పరిస్థితి చూసి చలించిపోయా**

నేరడిగొండ మండలం గుప్తాల గ్రామపంచాయతీ పరిధిలోని ఏషా గూడ గ్రామానికి చెందిన ఆత్రం జల్దేవి (18), నాగమణి (15) అక్కాచెల్లెళ్లు. రెండేళ్ల క్రితం కిడ్నీ సంబంధిత వ్యాధితో తండ్రి మృతి చెందగా, ఆరు నెలలకే తల్లి కూడా కన్నుమూసిందని బాపూరావు తెలిపారు. చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయిన వీరిద్దరూ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో నాగమణి అనారోగ్యానికి గురై రిమ్స్ ఐసీయూలో చికిత్స పొందడం బాధాకరమన్నారు. చెల్లి ప్రాణాలు కాపాడాలంటూ అక్క జల్దేవి కన్నీటిపర్యంతం కావడం తనను కలచివేసిందని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్య ఖర్చులు భరించలేని కుటుంబానికి తనవంతు సాయం అందించానని పేర్కొన్నారు.

**వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నా**

నాగమణికి అందిస్తున్న వైద్య సేవలపై రిమ్స్ వైద్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నానని శ్రీ రాథోడ్ బాపూరావు గారు తెలిపారు. చిన్నారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరానన్నారు. నవజాత శిశువుల విభాగాన్ని కూడా సందర్శించి అక్కడ అందుతున్న వైద్య సేవలు, పరిస్థితులపై వైద్యులతో చర్చించినట్లు చెప్పారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇతర రోగులను పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నానని పేర్కొన్నారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందడం అత్యంత ముఖ్యమని, ఆర్థిక స్థోమత లేక ఏ ఒక్కరూ వైద్యానికి దూరం కాకూడదని అన్నారు.

**నిరుపేద కుటుంబాలకు టీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది**

ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడమే తెలంగాణ రక్షణ సేన లక్ష్యమని లిరాథోడ్ బాపూరావు అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని పేదలకు, కష్టాల్లో ఉన్న కుటుంబాలకు తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారి కష్టాల్లో భాగస్వాములవుతూ నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తామని చెప్పారు. నాగమణి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, అక్కాచెల్లెళ్లు ధైర్యంగా ఉండాలని సూచించారు.

**ఉచిత విద్య, వైద్యం అందరికీ అందాలి**

పేద కుటుంబాల్లోని పిల్లలకు నాణ్యమైన విద్య అందాలని, అనారోగ్యానికి గురైన నిరుపేదలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందుబాటులో ఉండాలని రాథోడ్ బాపూరావు అన్నారు. ఈ లక్ష్యాలతోనే లితెలంగాణ రక్షణ సేన ౨=ూ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క లి పార్టీని స్థాపించి ప్రజల సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదని, డబ్బులు లేక ఏ నిరుపేద వైద్యం అందక ఇబ్బందులు పడకూడదని పేర్కొన్నారు. విద్య, వైద్య రంగాల్లో పేదలకు అండగా నిలవడంతోపాటు ప్రజా సమస్యల పరిష్కారానికి తమ పార్టీ కృషి చేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం నేరడిగొండ మండల కన్వీనర్ బానోత్ వసంత్ రావు సీనియర్ నాయకులు రఘునాథ్ గారు గుడిహత్నూర్ మండల్ కన్వీనర్ పిట్ల మహేందర్ ౨=ూ పార్టీ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు



సికె.న్యూస్.బోథ్ రెండో పంట సాగు చేయవద్దని ప్రభుత్వం చెబుతోందంటూ కొందరు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని రైతులు గమనించాలి. ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తగా వరి సాగు విషయంలో సూచనలు చేస్తోంది తప్ప, శనగలు, జొన్నలు, మొక్కజొన్న వంటి ఆరుతడి పంటలు సాగు చేయవద్దని చెప్పడం లేదు. వరి పంటకు నిరంతరంగా నీరు, అధిక విద్యుత్ అవసరం ఉంటుంది. నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకోకుండా వరి సాగు చేస్తే రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది. అందుకే రైతులు నష్టపోకుండా ప్రభుత్వం ముందస్తు సూచనలు చేస్తోంది. ఆరుతడి పంటలు సాగు చేసుకునే రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. శనగలు, జొన్నలు, మొక్కజొన్న వంటి పంటలకు అవసరమైన విద్యుత్ సరఫరా అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు విద్యుత్ ఉత్పత్తి, సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, రైతులకు పగటిపూట నిరంతర విద్యుత్ అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారు. రైతులు వాస్తవాలను తెలుసుకోవాలి. తప్పుడు ప్రచారాలను నమ్మి ఆందోళన చెందవద్దు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం.. రైతులకు అండగా నిలవడమే ప్రభుత్వ ధ్యేయం!

బొడ్డు గంగారెడ్డి
మాజీ బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్

# గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేసే వ్యక్తి జక్క సుధాకర్ రెడ్డి

సి.కె. న్యూస్ -- వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు
వలిగొండ మండలం కాంచనపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు జక్క సుధాకర్ రెడ్డి విజయదశమి దసరా పండుగ సందర్భంగా గ్రామ, మండల ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా ఆలయాల అభివృద్ధికి, పాఠశాలల అభివృద్ధికి, సామాజిక సేవా కార్యక్రమాలకు తన వంతు విరాళాలు అందిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. మాట ఇస్తే తప్పని వ్యక్తిగా, నమ్మకానికి మారుపేరుగా ఉంటూ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, పండుగలు ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందించాలని ఆయన ఆకాంక్షించారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, సిరిసంపదలు వెల్లివిరియాలని కోరుకుంటూ మరోసారి ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు.



# పేదల సంక్షేమం.. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలి: సీఎన్ రెడ్డి



సి.కె. న్యూస్ -- వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు:బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీఎన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు, వలిగొండ మండలం ఆరూరు గ్రామ ప్రజలకు విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యంతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజాసేవే లక్ష్యంగా పేదలకు ఆర్థిక సహాయం అందిస్తూ, ఆపదలో ఉన్నవారికి తన వంతు సహకారం అందించడం ఎంతో సంతృప్తినిస్తుందని తెలిపారు. గ్రామాల్లో ఆలయాల నిర్మాణానికి, పాఠశాలల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్నారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, పేదలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. పండుగలు ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందించే గొప్ప అవకాశాలని అన్నారు. గ్రామాల అభివృద్ధితోపాటు విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. దుర్గామాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ విజయదశమి ప్రతి కుటుంబానికి కొత్త ఆశలు, విజయాలు, అభివృద్ధిని అందించాలని సీఎన్ రెడ్డి కోరుకుంటూ ప్రజలందరికీ మరోసారి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# చింతకానిలో ఘనంగా దుర్గమ్మ కుంకుమార్చన

- అధిక సంఖ్యలో పాల్గొన్న దుర్గమ్మ భక్తులు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చింతకాని రామాలయం సెంటర్ దగ్గర ఉన్న కనకదుర్గమ్మ విగ్రహం వద్ద భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రత్యేక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ముఖ్యంగా ముత్తైదువులు తమ సౌభాగ్యం కోసం కుటుంబ క్షేమం కోసం చింతకానిలో ఉన్న అమ్మవారికి కుంకుమార్చన జరిపించారు. అమ్మవారి దివ్య అలంకారాలు దసరా ముగింపు రోజులు కావడంతో చింతకానిలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనం కోసం కుంకుమార్చన పూజలో పాల్గొని దుర్గమ్మ ఆశీస్సులు పొందారు.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిలారు మనోహర్ బాబు, ఉప సర్పంచ్ కోలా ఉమారాణి, కమిటీ సభ్యులు మరియు నాయకులు పాల్గొన్నారు.

# యువతకు మార్గదర్శిగా, గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న సురకంటి మురళీధర్ రెడ్డి



సి.కె. న్యూస్ -- వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు
సంఘం గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు సురకంటి మురళీధర్ రెడ్డి విజయదశమి దసరా పండుగ సందర్భంగా గ్రామ, మండల ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధికి పాటుపడుతూ యువతలో మంచి ఆలోచనలు పెంపొందించేలా, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతూ యువతకు మార్గదర్శిగా నిలుస్తున్నారు. పేదలకు తన వంతు ఆర్థిక సహాయం అందిస్తూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, దసరా పండుగ ప్రతి కుటుంబంలో ఆనందాన్ని నింపాలని ఆయన ఆకాంక్షించారు. యువత గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిస్తూ, దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరికీ విజయాలు, సుఖశాంతులు కలగాలని మరోసారి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.. బోథ్‌లో సోయాబీన్ కొనుగోలు కేంద్రం C CCప్రారంభం

**గతంలో కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేసిన విధంగానే ఈసారి కూడా కొనుగోళ్లు చేపట్టాలి ఇన్‌చార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్తాం**



**సికె.న్యూస్. ప్రతినిధి అదిలాబాద్:**ప్రస్తుత వాణిజ్య మార్కెట్‌లో కొనసాగుతున్న ధరలకు అనుగుణంగా రైతులకు న్యాయం జరిగేలా నాఫెడ్ (చీరాఖీజుణ) ద్వారా సోయాబీన్ కొనుగోళ్లు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. ఈ విషయాన్ని ఇన్‌చార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్లి, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి నాఫెడ్ ద్వారా కొనుగోళ్లు జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.రైతుల సంక్షేమానికి, వ్యవసాయ రంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. బోథ్‌లో రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని ూచీూ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ూవీజ) చైర్మన్ మల్లెపుల సత్యనారాయణ, ప్రారంభించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. రైతులు ఎంతో కష్టపడి పండించిన సోయాబీన్ పంటను విక్రయించుకునే సమయంలో వారికి మెరుగైన ధర లభించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం నాఫెడ్ (చీరాఖీజుణ) ద్వారా సోయాబీన్ కొనుగోళ్లు చేపట్టిన విధంగానే, ఈసారి కూడా రైతులకు ప్రయోజనం చేకూరేలా కొనుగోళ్లు చేపట్టాలని ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణ రావు గారి దృష్టికి తీసుకెళ్లి కోరుతామని తెలిపారు.రైతుల అభ్యున్నతి, వ్యవసాయ రంగ బలోపేతం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన చర్యల కోసం ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ూాజ సభ్యులు మొహమ్మద్, బోథ్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఆలపాటి అచ్యుతానంద్ రెడ్డి, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షేఖ్ అబూద్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఎస్.కె. అలీం, మండల వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ రఫీ, విజయ రాజా రెడ్డి, షమీందర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ మార్కెట్ అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వరీ దేవిని దర్శించుకున్న వైరా ఎమ్మెల్యే

- ప్రత్యేక పూజలు.. భక్తులకు అన్నదానం




**సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు అక్టోబర్ 17 2026:** ఏన్కూరు మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరీ దేవి అమ్మవారిని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా పండుగను పురస్కరించుకుని ఆలయానికి చేరుకున్న ఆయన అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించారు.

దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. పండుగ వేళ అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజలు, అన్నదాన కార్యక్రమంతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే దసరా పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మార్కెట్ చైర్మన్ లచ్చిరాం, మాజీ ఎంపీటీసీ మేడం ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## సాంగిడి గ్రామనికి 63 కెవి3 ట్రాన్స్ఫర్లు కేటాయించాలని....

**విద్యుత్ శాఖ ఎస్.ఈ గారిని కలిసిన సామ రూపేష్ రెడ్డి**



**సికె.న్యూస్. ప్రతినిధి ఆదిలాబాద్**బేల మండలం సాంగిడి గ్రామంలో లోవోల్టేజ్ కారణంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని విద్యుత్ శాఖ ఎస్.ఈ. సుభాష్ జాదవ్ గారిని శనివారం యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు నీటి అవసరాల,నిమిత్తం మోటార్లు ఆన్ చేస్తే పనిచేయని పరిస్థితి నెలకొందని,ప్రస్తుత ఒక్కవత పరిస్థితులలో రాత్రి సమయాలలో కనీసం ఫ్యాన్ కూలర్ లు కూడా తిరగడం లేదని,నిత్యవసరాలకు ఉపయోగపడే ఈ కరెంటు ఇలా ఇబ్బందులకు గురి చేయడంతో ప్రజలు నానా అవస్థలకు గురవుతున్నారు.కావున లో వోల్టేజ్ కరెంటు దృష్టిలో ఉంచుకొని సాంగిడి గ్రామంలో నెలకొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని 63 కెవి ట్రాన్స్ఫార్మర్ లు 3 మంజూరు చేసి,ప్రజలకు విద్యుత్ సమస్యలను దూరం చేయాలని విజ్ఞప్తి చేశారు.దీనికి వెంటనే స్పందించిన జిల్లా ట్రాన్స్కో సూపర్డెంట్ సుభాష్ జాదవ్ సంబంధిత డి.ఈ.తో ఫోన్లో మాట్లాడి సమస్యను 15 రోజుల్లో పరిష్కరించాలని తెలుపగా,ఇందుకు నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.కలిసిన వారిలో గ్రామ ఉపసర్పంచ్ జిమ్మ శేఖర్,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ మేకల జితేందర్,తది తరులు ఉన్నారు.

# ప్రజలందరికీ విజయాలు, సుఖసంతోషాలు కలగాలి

- వెల్వర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉక్కుర్తి స్వామి



**సి.కె. న్యూస్ -- వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెల్వర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉక్కుర్తి స్వామి గ్రామ ప్రజలకు విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, పార్టీ కార్యకర్తలకు, యువతకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారు. గ్రామ అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తున్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని, ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం పెంపొందాలని ఆకాంక్షించారు. విజయదశమి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు, శాంతి, సౌభాగ్యాలు తీసుకురావాలని కోరుకుంటూ గ్రామ ప్రజలందరికీ మరోసారి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## పదేళ్లుగా కోర్టుకు హాజరుకాని దొంగతనం కేసు నిందితుడిపై ఎన్‌బీడబ్ల్యూ అమలు

- 2015లో ఆదిలాబాద్‌లో ఇంటి తాళాలు పగులగొట్టి బంగారం, వెండి ఆభరణాలు, నగదు చోరీ
- సాంకేతిక ఆధారాలతో నిందితుడిని గుర్తించి పట్టుకున్న వన్‌టౌన్ పోలీసులు
- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పలు దొంగతనం కేసుల్లో నిందితుడిగా ఉండి తప్పించుకుని తిరుగుతున్న వ్యక్తి
- వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్.




**సికె.న్యూస్. ప్రతినిధి..ఆదిలాబాద్**
2015 జూలైలో ఆదిలాబాద్‌లోని కోలిపుర ప్రాంతంలో ఇంటి తాళాలు పగులగొట్టి బంగారం, వెండి ఆభరణాలు, నగదును చోరీ చేసిన ఘటనలో వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 233/2015 కింద ఐపీసీ 457, 380 సెక్షన్లతో కేసు నమోదైంది. ఈ కేసులో నిందితుడు తిరువెందుల మహేష్ అలియాస్ ప్రసాద్ (26), గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తి నిందితుడిగా ఉన్నాడు. కేసు విచారణలో భాగంగా కోర్టుకు హాజరుకాకుండా గత పదేళ్లుగా తప్పించుకుని తిరుగుతున్న నిందితుడిని ఒంగోలు నందు సాంకేతిక ఆధారాలతో గుర్తించిన వన్‌టౌన్ పోలీసులు నాన్ బెయిలబుల్ వారెంట్ (చీదీఔ)ను అమలు చేశారు. నిందితుడిని తదుపరి న్యాయ ప్రక్రియ నిమిత్తం కోర్టు ముందు హాజరు పరచడం చేసి, చట్టపరమైన చర్యలు చేపట్టడం జరిగిందని వన్టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్ తెలిపారు.

# సైబర్ నేరగాళ్ల వలలో పడొద్దు.. అప్రమత్తతే రక్షణ



- వారం రోజుల్లో 24 ఫిర్యాదులు నమోదు
- 13 యూపీఐ మోసాల ఫిర్యాదులు.. రూ. లక్షల నష్టం
- క్రెడిట్ కార్డు, ఆన్‌లైన్ ఉద్యోగాల పేరుతో మోసాలు
- ఓటీపీ, యూపీఐ పిన్, బ్యాంకు వివరాలు ఎవరికీ చెప్పవద్దు
- సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్ :**ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులను నమ్మవద్దని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచించారు. ఆదిలాబాద్ జిల్లాలో గత వారంలో మొత్తం 24 ఫిర్యాదులు నమోదయ్యాయని, వీటిలో 13 యూపీఐ మోసాలకు సంబంధించినవని తెలిపారు. సైబర్ నేరగాళ్లు వివిధ పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నందున ప్రతి లావాదేవీ విషయంలో జాగ్రత్తగా ఉండాలని, మోసానికి గురైతే వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.

జిల్లాలో నమోదైన పలు సైబర్ ఫిర్యాదుల వివరాలు:

1. యూపీఐ మోసాలు -- 13 ఫిర్యాదులు,
నకిలీ క్యూఆర్ కోడ్లు, వస్తువుల విక్రయ ప్రకటనలు, నకిలీ ఏఐ సబ్‌స్క్రిప్షన్లు, పశువుల విక్రయాల పేరుతో మోసాలకు పాల్పడిన ఘటనల్లో బాధితులకు నష్టం జరిగినట్లు వివరాలు వెల్లడిస్తున్నాయి. తెలియని లింకులు, క్యూఆర్ కోడ్లను ఉపయోగించవద్దని పోలీసులు సూచించారు.

2. వ్యక్తిగత వివరాల దొంగతనం -- 3 ఫిర్యాదులు
మొబైల్ హ్యాకింగ్, నకిలీ కస్టమర్ కేర్ కాల్స్, క్రెడిట్ కార్డు పరిమితి పెంచుతామనే పేరుతో వివరాలు సేకరించి రూ.1,27,595 మోసం చేసినట్లు కేసులు నమోదయ్యాయి. కార్డు వివరాలు, ఓటీపీ, సీవీవీ ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు.

3. ఆన్‌లైన్ సేవల మోసం -- 1 ఫిర్యాదు
ఇన్‌స్టాగ్రామ్‌లో డీజే బాక్స్ డెలివరీ పేరుతో జీపీఎస్ విడుదల ఛార్జీలు అడిగి బాధితుడి నుంచి రూ.12,040 వసూలు చేసినట్లు ఫిర్యాదు నమోదైంది. వస్తువులు అందించే ముందు అదనపు ఛార్జీల పేరుతో డబ్బులు అడిగే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి.

4. క్రెడిట్ కార్డు, ఈకేవైసీ మోసం -- 1 ఫిర్యాదు
ఈకేవైసీ పేరుతో వాట్సాప్ వీడియో కాల్ ద్వారా క్రెడిట్ కార్డు వివరాలు సేకరించిన ఘటనలో రూ.1,22,811 నష్టం జరిగినట్లు వివరాలు వెల్లడిస్తున్నాయి. కార్డు ఫొటోలు, సీవీవీ, ఓటీపీ వివరాలను గుర్తుతెలియని వ్యక్తులకు పంపవద్దని సూచించారు.

5. ఆన్‌లైన్ ఆదాయం, ఉద్యోగాల పేరుతో మోసాలు -- 2 ఫిర్యాదులు
వాట్సాప్ స్టేటస్‌లు వీక్షిస్తే ఆదాయం వస్తుందనే పథకం ద్వారా రూ.600, ఇంటి నుంచే ఉద్యోగం పేరుతో ప్రీపెయిడ్ రిజిస్ట్రేషన్ ఫీజుల ద్వారా రూ.9,498 మోసం చేసినట్లు వివరాలు సూచిస్తున్నాయి. తక్కువ సమయంలో అధిక ఆదాయం వస్తుందనే హామీలను నమ్మవద్దని పోలీసులు తెలిపారు.

జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ కోరారు.

## కార్మికుల జీవితాల్లో పండుగ వెలుగులు నింపిన నందారం నరసింహ గౌడ్

**450 మంది కార్మికులకు దసరా కానుకగా నూతన వస్త్రాల పంపిణీ**



**అమీన్‌పూర్, అక్టోబర్ 17(సీ కే న్యూస్):**దసరా పండుగను పురస్కరించుకుని అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ఆదర్శనీయ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. నిత్యం ప్రజలకు పారిశుద్ధ్య సేవలు అందిస్తూ, తాగునీటి సరఫరాలో కీలక పాత్ర పోషిస్తున్న సుమారు 450 మంది కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.

అమీన్‌పూర్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులు, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ సిబ్బందిని తన నివాసానికి కుటుంబ సమేతంగా ఆహ్వానించిన నరసింహ గౌడ్, మహిళా కార్మికులకు చీరలు, పురుష కార్మికులకు షర్టులు అందజేశారు. వారిని సొంత కుటుంబ సభ్యుల్లా ఆదరిస్తూ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ, ఎండనక, వాననక ప్రజారోగ్య పరిరక్షణ కోసం రహదారులను పరిశుభ్రంగా ఉంచుతూ, ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించేందుకు కృషి చేస్తున్న కార్మికుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. తెలంగాణ ప్రజలు ఎంతో వైభవంగా జరుపుకునే విజయదశమి పండుగను కార్మికులు సైతం తమ కుటుంబాలతో కలిసి సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్మికుల ముఖాల్లో చిరునవ్వులు చూడటమే తమ కుటుంబానికి నిజమైన పండుగ సంతోషమని పేర్కొన్నారు.

అనంతరం కార్మికులు మాట్లాడుతూ, తమ సేవలను గుర్తించి పండుగ వేళ నూతన వస్త్రాలను అందజేసి ఆత్మీయంగా ఆదరించిన నందారం నరసింహ గౌడ్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఆయన కుటుంబానికి భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎన్జీ యువసేన సభ్యులు ఇంద్రేశం ప్రకాష్ ముదిరాజ్, ఇంద్రేశం జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నందారం శ్రీనివాస్ గౌడ్, దాసు యాదవ్, శేఖర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, మల్లేష్, భాస్కర్ రెడ్డితో పాటు స్థానిక ప్రముఖులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలందరి జీవితాల్లో విజయాలు, సుఖసంతోషాలు వెల్లివిరియా

- మత్స్యగిరి దేవస్థానం ధర్మకర్త కూర వెంకటేశం ముదిరాజ్



**సి.కె. న్యూస్ -- వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు:**వలిగొండ: శ్రీ మత్స్యగిరి గుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ధర్మకర్త కూర వెంకటేశం ముదిరాజ్ మండల, గ్రామ ప్రజలకు విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు, సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నారు.ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక సేవతో పాటు సామాజిక సేవలోనూ ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.దసరా పండుగ సందర్భంగా ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పండుగ ప్రతి ఒక్కరికీ కొత్త ఆశలు, విజయాలు అందించాలని కోరుకుంటూ ప్రజలందరికీ మరోసారి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# కైలాస్ టేకిడి ఆలయాన్ని దర్శించుకున్న మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ గారు



సికె.న్యూస్.బోథ్: బోథ్ మండలంలోని నిగిని గ్రామ సమీపంలో గల ప్రసిద్ధ శ్రీ కైలాస్ టేకిడి శివాలయాన్ని బోథ్ మాజీ ఎంపీపీ శ్రీ తుల శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా తుల శ్రీనివాస్ మాట్లాడుతూ, 24 సంవత్సరాల క్రితం లింబ మహారాజ్ గారి కలలో రావడంతో ఇక్కడ అటవీ ప్రాంతంలో గుట్ట పైన భక్తుల సహకారంతో శివాలయాన్ని ప్రారంభించారని తెలిపారు.

దట్టమైన అటవీ ప్రాంతం ఉండడంతో రోడ్డు సౌకర్యం లేక భక్తులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, తాను మార్కెట్ చైర్మన్, ఎంపీపీగా ఉన్న సమయంలో గ్రామస్తుల సహాయ సహకారాల తో మొరం రోడ్డు వేయడం జరిగిందని అన్నారు.

తరువాత కేసీఆర్ గారి ప్రభుత్వంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారి కృషితో 13 కోట్లతో రోడ్డు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇక్కడ కరెంట్ సౌకర్యం లేదని, ఫారెస్ట్ వారు రోడ్డును ఆపడం జరిగిందని పేర్కొన్నారు.

శాసన సభ్యులు అనిల్ జాదవ్ ఎంపీ గారితో కలిసి మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి త్వరలోనే రోడ్డును పూర్తి చేయిస్తానని తెలిపారని అన్నారు. అలాగే భక్తులకు అవసరమైన సౌకర్యాలను, చేయాల్సిన పనులపై ఎమ్మెల్యే గారు త్వరలోనే పూర్తి చేస్తానని తెలిపారని చెప్పారు.శివయ్యను కోరిన కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకమని, శివయ్య అనుగ్రహంతో ప్రజలందరూ సంతోషాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రూప్చంద్,భక్తులు పాల్గొన్నారు .

# సకల అంగుళాలతో అభివృద్ధి చేస్తా

- భీంపూర్ మండలాన్ని సకల హంగులతో అభివృద్ధి చేస్తాం -- బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్
- భీంపూర్ మండల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు.. రహదారులు, విద్యుత్ సదుపాయాల మెరుగుదలకు కృషి



సికె.న్యూస్. బీంపూర్:భీంపూర్: భీంపూర్ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని గౌరవ బోత్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్ గారు తెలిపారు.

భీంపూర్ మండల పర్యటనలో భాగంగా ముందుగా కరంజీ గ్రామంలో నవరాత్రుల సందర్భంగా కొలువుదీరిన దుర్గాదేవి అమ్మవారిని ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మండల ప్రజల చిరకాల వాంఛ అయిన కరంజీ--గుబిడి రహదారి పనులను త్వరలోనే పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే గవర్గం నుంచి నీపాని వరకు రహదారి పనులు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. అదేవిధంగా, రూ.75 కోట్ల వ్యయంతో జాందాపూర్ నుంచి మండవి వరకు రహదారి నిర్మాణ పనులను కూడా అతి త్వరలో ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

అనంతరం కరంజీ టీ గ్రామంలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందడంతో పాటు, విద్యుత్ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.తదుపరి మండల పరిషత్ పాఠశాలలో నిర్మించిన స్టేజ్ షెడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. విద్యార్థులకు, పాఠశాల కార్యక్రమాలకు ఉపయోగపడేలా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.

భీంపూర్ మండల అభివృద్ధికి రహదారులు, విద్యుత్, విద్య తదితర రంగాల్లో ప్రాధాన్యతనిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మర్ల కాల్చేప్ యాదవ్, మాజీ సర్పంచ్ నరేందర్ యాదవ్, మాజీ జడ్పీటీసీ కుమ్రా సుధాకర్, మాజీ ఎంపీపీ కుదమేత సంతోష్, బీఆర్ఎస్ యువ నాయకులు కేమా శ్రీకాంత్, మాజీ మండల కన్వీనర్ నాగయ్య యాదవ్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు మాడవి లింబాజీ, సర్పంచులు దత్తు, గోపాల్, కపిల్, లాస్మన్న, స్వామి, వినోద్, నితిన్, అనిల్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపల్లిలో మధుగం మహేష్ యాదవ్ నూతన గృహప్రవేశం

**నూతన గృహంలో మహేష్ కుటుంబం ఆనందాల వెల్లువ..**

సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి :చిన్నంబావి మండల పరిధిలోని లక్ష్మీపల్లి గ్రామం లో మధుగం మహేష్ యాదవ్ నూతన గృహప్రవేశం.. ప్రతి కుటుంబ జీవితంలో ఓ మధురమైన మైలురాయి. ఎన్నో ఆశలు, మరెన్నో ఆకాంక్షల మధ్య నిర్మించుకున్న సొంతింటిలోకి అడుగుపెట్టడం ప్రతి ఒక్కరికీ జీవితాంతం గుర్తుండిపోయే అపురూపమైన ఘట్టం. ఈ కార్యక్రమానికి భవాని మతా దీక్ష మాలదారులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల పరిధిలోని వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని మధుగం మహేష్ కుటుంబాన్ని ఆశీర్వదించారు. ఈ నేపథ్యంలో లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన మధుగం మహేష్ యాదవ్ నూతన గృహప్రవేశం ప్రత్యేకతను సంతరించుకుంది. కొత్త ఇంటిలోకి అడుగుపెట్టడం ద్వారా మహేష్ యాదవ్ కుటుంబంలో నూతన ఆనందాలు వెల్లివిరియాలని, ఆ గృహం సుఖసంతోషాలకు, సిరిసంపదలకు, ఆరోగ్య ఐశ్వర్యాలకు నిలయంగా మారాలని ఆకాంక్షించే శుభ సందర్భం ఇది. సొంతింటి కల సాకారమవడం ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో సంతృప్తినిచ్చే విషయమని, నూతన గృహం కుటుంబ సభ్యుల ఆశలు, ఆశయాలకు వేదిక కావాలని ఆకాంక్షిస్తున్నారు. సుఖసంతోషాలతో విరాజిల్లాలి.. నూతన గృహం! మధుగం మహేష్ యాదవ్ నూతన గృహంలో సుఖశాంతులు వెల్లివిరియాలని, కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, వారి జీవితాల్లో మరెన్నో విజయాలు, శుభ పరిణామాలు చోటుచేసుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. కొత్త ఇల్లు.. కొత్త ఆశలు.. కొత్త ఆనందాలు.. మహేష్ యాదవ్ కుటుంబానికి నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు!







# నీరందక.. వాన కురవక.. ఎండిన రైతు ఆశలు!

- 11 ఎకరాల్లో మొక్కజొన్న పంట నష్టం.. పెట్టుబడి బూడిదేనా?
- గూడెం గ్రామ రైతు మేకల సతీష్ యాదవ్‌కు తీరని నష్టం



సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి:ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పంట కళ్ల ముందే ఎండిపోతుంటే ఆ రైతు గుండె ఎంత తల్లడిల్లుతుందో! అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టి, పంట చేతికొస్తుందన్న ఆశతో ఎదురుచూసిన అన్నదాతకు ప్రకృతి ప్రతికూల పరిస్థితులు కన్నీళ్లనే మిగిల్చాయి. నీరు లేక.. వర్షం కురవక.. పంటలుఎండిపోవడంతో రైతు ఆశలు ఆవిరవుతున్నాయి. చిన్నంబావి మండలం గూడెం గ్రామానికి చెందిన రైతు మేకల సతీష్ యాదవ్ పరిస్థితి ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. మేకల సతీష్ యాదవ్ సాగు చేసిన ఏడు ఎకరాల మొక్కజొన్న పంట, నాలుగు ఎకరాల మినుము పంట నీటి ఎద్దడి, వర్షాభావ పరిస్థితుల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్నాయి. సుమారు 75 రోజుల మొక్కజొన్న పంటతో పాటు మినుము పంట కూడా ఎండుముఖం పట్టడంతో మొత్తం 11 ఎకరాల్లో సాగు చేసిన పంటల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది.

పంటలు ఏపుగా పెరిగి దిగుబడిచేతికందుతుందని భావించిన సమయంలోనే నీటి కొరత రైతు ఆశలపై నీళ్లు చల్లింది.

**పెట్టుబడులు ఎలా తీర్చాలి?**

విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, దుక్కి దున్నడం, ఇతర వ్యవసాయ ఖర్చుల కోసం రైతు పెట్టిన పెట్టుబడులు ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారాయి. పంటలపై ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతుకు దిగుబడి రాకపోతే కుటుంబ పోషణ, వ్యవసాయ ఖర్చులు, అప్పుల చెల్లింపులు ఎలా చేయాలన్నఆందోళన తప్పడం లేదు. పంటను కాపాడుకోవాలన్న తపన ఉన్నా, సాగునీరు అందుబాటులో లేకపోవడం, వర్షాలు కురవకపోవడం రైతును నిస్సహాయ స్థితిలోకి నెట్టాయి.

**అధికారులు స్పందించాలి.. రైతును ఆదుకోవాలి**

రైతు కష్టాన్ని గుర్తించి సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే గూడెం గ్రామంలోని పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపరిహారాన్ని అంచనవేయాలని రైతులును ఆదుకోవాలని కోరుతున్నారు.

# అసమాన కలం యోధుడు షోయబుల్లా ఖాన్..



**సంకెళ్ళు మోస్తున్న మీడియాకు షోయబ్ స్ఫూర్తి**

**టీయూడబ్ల్యూజే(ఐజేయూ)**

**ఆధ్వర్యంలో ఘనంగా106 వ జయంతి వేడుకలు**

సికె న్యూస్ అక్టోబర్ 17 మహబూబాబాద్ జిల్లా (పతినిధి: మురళి మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ : పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామిక ,విలువలు కోసం మరియు మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడిన జర్నలిస్టు యోధుడు షోయబుల్లాఖాన్ అని,, ప్రస్తుతం మతోన్మాదం దేశమంతటా మరోసారి ప్రజ్వ రిల్లుతున్న ప్రస్తుత తరుణంలో షోయబుల్లా ఖాన్ పోరాటాన్ని, త్యాగాన్ని స్మరించుకోవాల్సిన అవసరం ఉన్నదని టీయూడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల అధ్యక్షులు ఎస్.కె.సల్మాన్ పాషా అన్నారు...

మండల కేంద్రంలోనీ గ్రామపంచాయతి ఆవరణంలో నిర్వహించిన షోయబుల్లాఖాన్ 106వ జయంతి సందర్భంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సల్మాన్ మాట్లడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చదువు కొని ప్రభుత్వోద్యోగంలో చేరకుండా ఆదాయం తక్కువైనప్పటికీ జర్నలిస్టు వృత్తిని ఎంచుకున్నాడు. జీ హుజూర్ అనకుండా స్వేచ్ఛగా బతకడమే గాకుండా పదిమందిని చైతన్యపరిచేందుకు పత్రిక రంగమే గొప్పదని తలిచిండు.. మొదట 'తేజ్' అనే పత్రికలో పనిచేసి నిజాం ప్రభుత్వాన్ని, అధికార వర్గాన్ని విమర్శించడంతో దాన్ని నిషేధించారు. ఇవ్వాళ పత్రికా స్వేచ్ఛర్యాంకింగ్ ల్లో మొత్తం 180 దేశాల్లో ఇండియా 161వ స్థానంలో ఉన్నది. 'రిపోర్టర్స్ వితౌట్ బార్డర్స్' అనే సంస్థ సర్వేలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. జర్నలిస్టు రాణా అయూబ్ పోస్టులను ప్రభుత్వ ఆదేశా లకు తలొగ్గి 'ట్విటర్' సంస్థ తొలగించింది. జర్నలిస్టు రవీష్కుమార్, తులసి చందు ఇట్లా వందలాది ప్రశ్నించే వారిని ట్రోలింగ్ చేయడం, కొన్ని చోట్ల భౌతిక దాడులకు గురి చేయడం నిత్యకృత్యమయింది అని, ఇట్లా మీడియా స్వేచ్ఛ ప్రమాదంలో ఉన్న ప్రస్తుత తరుణంలో దేశ ఐక్యత, లౌకిక, ప్రజాస్వామిక విలువల కోసం, పత్రికా స్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛ కోసం, నమ్మిన సిద్ధాంతాన్ని ప్రచారం చేసే, నిజాల్ని వెలుగులోకి తెచ్చే జర్నలిస్టుల హక్కుల కోసం ప్రాణాలను పణంగా పెట్టి కొట్లాడిన వీరుడు షోయబుల్లా ఖాన్ ను మళ్ళీ మళ్ళీ స్మరించుకోవాలని, షోయబుల్లా ఖాన్ హత్య ప్రజాస్వామ్యానికి, లౌకిక విలువలకు, పత్రికా స్వేచ్ఛకు పెద్ద విఘాతం అని చనిపోయి 80 ఏండ్లయిన తర్వాత కూడా ఇప్పుడు అంతకంటే పెద్ద ప్రమాదాన్ని మీడియా ఎదుర్కొంటున్నది. రాజ్యాంగం మనకు ఆర్టికల్ 19(1)ఎ లో కల్పించిన భావప్రకటనా స్వేచ్ఛకు భంగం కలుగుతున్నది. ఇట్లాంటి సందర్భంలో వర్కింగ్ జర్నలిస్ట్ లు అంత షోయబుల్లాఖాన్ లాంటి త్యా గధనుల స్ఫూర్తిని ఆవాహన చేసుకోవాలి అని

ప్రస్తుతం దేశమంతటా రగులుస్తున్న చిచ్చును చల్లార్చాలన్నా, షోయబ్ ఆశయాలు సదా ప్రచారంలో ఉండాలన్నా ఆయన స్మారకంగా ప్రతియేటా 'హిందూ--ముస్లిం' ఐక్యతను కాపాడి, పెంపొందించే ఒక ఉత్తమ జర్నలిస్టుకు తెలంగాణ 'మీడియా అకాడెమి' తరఫున అవార్డు ఇవ్వాల్సిన అవసరమున్నది. అంతేగాదు ఆయన జీవితాన్ని పాఠ్యాంశంగా బోధించాల్సిన అవసరమున్నది అని అన్నారుఈ కార్యక్రమంలో ఐజేయూ జిల్లా నాయకులు పాలడుగు శ్రీధర్, శెట్టి పరుశురాం, మండల ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్,ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్, రాకేష్ వర్మ , ముఖ్య సలాదారులు సునీల్,రాజు కుమార్, చాపల శ్రీనివాస్ , వెంకట్ తదితరులు పాల్గొన్నారు

# పెద్దపల్లిలో చింతలముని నల్లారెడ్డి స్వామి ముఖద్వారం ప్రారంభం

ప్రారంభోత్సవంలో పాల్గొన్న సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి.







మల్దకల్ అక్టోబర్ 17: గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామంలోని పాల్వాయి చింతలముని నల్లారెడ్డి స్వామి ఆలయ ముఖద్వారాన్ని గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా ప్రారంభించారు. కీ.శే. అనంత నారాయణ శెట్టి, కుంటి నారాయణ శెట్టి జ్ఞాపకార్థం, నిర్మాణ దాత హోటల్ బీసన్న సహకారంతో ఈ ముఖద్వారాన్ని నిర్మించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ శిరీష రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. చింతలముని నల్లారెడ్డి స్వామి కృపతో సమృద్ధిగా వర్షాలు కురిసి, రైతులు పండించిన పంటలు బాగా పండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పాల్వాయి రాముడు, ఉపసర్పంచ్ లక్ష్మీ నర్సింహులు, శివన్న, సురేంద్రయ్య, బీసన్న, సత్యన్న తదితరులు పాల్గొన్నారు.

# దాబా హోటల్ నుండి కలుషిత నీరు...

- దెబ్బతింటున్న పంట పొలాలు...
- ఆందోళన వ్యక్తం చేసిన రైతులు...



పెబ్బేరు అక్టోబర్17 (సి కే న్యూస్)పెబ్బేరు జాతీయ రహదారిపై ఉన్న దాబా (శ్రీ కృష్ణ దేలికేఫీ)హోటల్ నుండి కలుషిత నీరు, కెమికల్స్ మరియు వ్యర్థాలు పక్కనే ఉన్న వ్యవసాయ పొలాల్లోకి విడుదల కావడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కలుషితమైన నీరు కాలువలోకి వెళ్లి పొలాల్లోకి వెళ్లడంతో మురుగునీరు నిరంతరం పొలాల్లోకి చేరడం వల్ల పొలం నేల తన సహజత్వాన్ని కోల్పోయి, చౌడు భూమిగా మారే ప్రమాదం ఉందని,పంటలు దెబ్బతింటున్నాయని, పరిసర ప్రాంతాల్లో చెడు వాసన వస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.హోటల్ యాజమాన్యంకు ఎన్నో సార్లు హెచ్చరించిన కూడ అలాగే కలుషితమైన నీరు వదులుతున్నారని వాసన భరించలేకపోతున్నామని జూరాల ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసిన కూడా పట్టించుకోవడంలేదని వాపోయారు.హోటల్ యాజమాన్యం సరైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసుకోకుండా బహిరంగంగా నీటిని వదులుతున్నందుకు ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తామని రైతులు వాపోయారు.

## బల్లి పెద్ద వీరయ్యకు సర్పంచ్, సీపీఎం నాయకుల నివాళులు

- వీరయ్య మృతితో తిరుమలాపురంలో విషాదఛాయలు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఖమ్మం జిల్లా చింతకాని మండలం తిరుమలాపురం గ్రామానికి చెందిన బల్లి పెద్ద వీరయ్య గత రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

వీరయ్య మృతి విషయం తెలుసుకున్న తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబుతో పాటు సీపీఎం మండల నాయకులు ఓబీనబోయిన అచ్చయ్య, పాతర్లపాడు ఉపసర్పంచ్ దారెల్లి సురేష్, మాజీ సీపీఎం ఉపసర్పంచ్ నెల్లూరి వెంకటేశ్వర్లు, సీపీఎం నాయకులు యడవల్లి వెంకటేశ్వర్లు, సామినేని కన్నయ్య, మాజీ వార్డ్ మెంబెర్ ఉసికల నారాయణ, కర్రి బాబు తదితరులు శనివారం ఉదయం మృతుడి నివాసానికి చేరుకున్నారు. వీరయ్య భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.లి

అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరయ్య మృతి పట్ల గ్రామ ప్రజలు, బంధువులు, పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

## మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలి

- జీతాలు తగ్గించడం సరైన పద్ధతి కాదు --- జీవో నంబర్ 1181 రద్దు చేయాలి



**నారాయణఖేడ్:అక్టోబర్ (17) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.** మున్సిపల్ కార్మికుల వేతనాలను పెంచాలని, ఇప్పటికే అందుతున్న జీతాలను తగ్గించడం సరైన పద్ధతి కాదని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ చిరంజీవి డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల వేతనాలకు సంబంధించిన జీవో నంబర్ 1181ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని కోరారు.

మున్సిపల్ కార్మికులు పట్టణాల పరిశుభ్రత కోసం ప్రతిరోజూ కష్టపడి పనిచేస్తున్నారని, అలాంటి కార్మికుల జీతాలను తగ్గించడం వల్ల వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని చిరంజీవి పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి, వారి వేతనాలను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఎల్‌నినో ఎఫెక్ట్.. ప్రత్యామ్నాయ పంటలే రైతులకు శ్రీరామరక్ష!

- నీటి ఎద్దడిని అధిగమించాలంటే చిరుధాన్యాల సాగు తప్పనిసరి
- జగన్నాధపురం రైతు వేదికలో అవగాహన సదస్సు...... రైతులకు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి చింతకాని :** ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, నీటి లభ్యతకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని మధిర సహాయ వ్యవసాయ సంచాలకురాలు (ఏడీఏ) ఐ. వాణిశ్రీ సూచించారు. శనివారం చింతకాని మండలం జగన్నాధపురం రైతు వేదికలో ఎల్‌నినో ప్రభావంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఏడీఏ వాణిశ్రీ మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉన్నందున రైతులు నీటి వినియోగంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. భూగర్భ జలాలు తగ్గే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నీటిని అధికంగా వినియోగించే వరి, మొక్కజొన్న పంటల సాగుపై పునరాలోచించాలని సూచించారు. వ్యవసాయ శాఖ సూచించిన ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా నీటి కొరతను అధిగమించవచ్చని తెలిపారు. రైతులకు అవసరమైన విత్తనాలు, సబ్సిడీ సౌకర్యాలను వ్యవసాయ శాఖ ద్వారా అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.మండల వ్యవసాయ అధికారి పి. సతీష్ మాట్లాడుతూ.. ఒక ఎకరం వరి పంటకు సుమారు 30 నుంచి 35 తడులు, మొక్కజొన్న పంటకు 6 నుంచి 8 తడుల నీరు అవసరమవుతుందని వివరించారు. నీటి కొరత ఉన్న సమయంలో వరి సాగు వల్ల బోర్లలో నీటి మట్టాలు మరింత తగ్గే ప్రమాదం ఉందన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా పెసర, మినుము, జొన్న, సజ్జ, రాగి వంటి పంటలను సాగు చేయాలని సూచించారు. తక్కువ నీటితో పండించే పంటలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. నీటిని పొదుపుగా వినియోగిస్తూ భూగర్భ జలాలను సంరక్షించుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ శ్రీకాంత్, నీటిపారుదల శాఖ అధికారులు,జగన్నాధపురం సర్పంచ్ తాళ్లూరి స్వప్న, మత్కేపల్లి సర్పంచ్ కంచం ద్రౌపది, బొప్పారం సర్పంచ్ ఎస్‌కే రహమతుల్లా, తిర్లాపురం సర్పంచ్ చపలమడుగు వీరబాబు, తిమ్మినేనిపాలెం సర్పంచ్ కొమ్ము ప్రభు, ఆత్మ (ఏటీఎంఏ) డైరెక్టర్ తోటకూరి ప్రగతి, మత్కేపల్లి ఏఎంసీ డైరెక్టర్ బందెల నాగార్జున, ఏఈఓ బి. కార్తీక్, ఎస్‌కే అయేషా ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.ఈ అవగాహన సదస్సులో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని ఎల్‌నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి పొదుపు పద్ధతులపై తమ సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు

# దుర్గా యూత్ ఆధ్వర్యంలో భారీ అన్నప్రసాద వితరణ.

**భక్తులకు అన్నప్రసాదం అందించిన సర్పంచ్ నారగాని రాంబాయి.**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో దుర్గా యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారి నవరాత్రి వేడుకల్లో భాగంగా భక్తిశ్రద్ధలతో కచ్చిర్ సెంటర్‌లో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, గ్రామం సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తి పారవశ్యాన్ని నింపింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి హాజరై మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని అందజేశారు. శ్రీదేవి నవరాత్రుల పవిత్ర సమయంలో అమ్మవారి సేవలో భాగంగా అన్నదానం నిర్వహించడం విశేషమని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం దైవసేవతో సమానమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

అన్నదానం మహాదానం..

అన్నం పెట్టడం ఆ దేవుడికి చేసే సేవతో సమానం అనే సందేశాన్ని చాటుతూ దుర్గా యూత్ సభ్యులు అన్నప్రసాద వితరణ చేపట్టారు. భక్తి, సేవాభావం, మానవత్వాన్ని ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. శ్రీదేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ఈకార్యక్రమంలోవంకాయలపాటి లచ్చయ్య,నారగాని శ్రీనివాసరావు,తోటకూరి చిన్న,అంబటి శాంతయ్య, సామినేనిఅప్పారావు,కొమ్మినేని వెంకటేశ్వర్లు,మద్దినేని వెంకటేశ్వర్లు,బయ్యారు శ్రీరాములు,కొండ గోపి,రౌతు అప్పారావు,బీజేపీ రామారావు, సామినేని బాబురావు,బయ్యారు శ్రీరాములు,సామినేని బాబురావు,కందరబోయిన కొండలరావు,నిర్వాహకులు, కమిటీ సభ్యులు,భవాని మాలదారులు,భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

నిర్వాహకులు

చక్కటి అన్న ప్రసాదాన్ని అందించినందుకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.





## మాలలకు రోస్టర్ పాయింట్ల కేటాయింపులో న్యాయం చేయాలి



- గ్రూప్--3 నియామకాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలి
- మధిర తహసీల్దార్‌కు మాల మహానాడు పట్టణ కమిటీ వినతిపత్రం

**మధిర,అక్టోబర్ 17(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర లో ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో గ్రూప్--3 కేటగిరీలో మాలలకు రోస్టర్ పాయింట్ల కేటాయింపులో న్యాయం చేయాలని మాల మహానాడు మధిర పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం మధిర తహసీల్దార్‌కు కమిటీ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు.

ప్రస్తుతం గ్రూప్--××× కేటగిరీలో మాలలకు 22వ రోస్టర్ పాయింట్ నుంచి కేటాయింపులు ఉన్నాయని కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. దీనివల్ల ప్రారంభ రోస్టర్ పాయింట్ల పరిధిలో మాలలకు తగిన అవకాశం లభించడం లేదని వివరించారు. ఈ నేపథ్యంలో రోస్టర్ విధానాన్ని సమీక్షించి, మాలలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.లి

ప్రారంభ రోస్టర్ పాయింట్లలో అవకాశం కల్పించాలి

గ్రూప్--××× నియామకాల్లో 1 నుంచి 10 పాయింట్ల పరిధిలో ఒక పాయింట్, 11 నుంచి 20 పాయింట్ల పరిధిలో మరో పాయింట్ మాలలకు కేటాయించేలా తమ ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలించాలని కమిటీ డిమాండ్ చేసింది. ప్రస్తుత రిజర్వేషన్ నిబంధనలు, రోస్టర్ విధానం, సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులను సమగ్రంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది.లి

సామాజిక న్యాయం దిశగా ప్రభుత్వం స్పందించాలి

ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో అన్ని వర్గాలకు న్యాయమైన ప్రాతినిధ్యం లభించేలా చర్యలు తీసుకోవాలని మాల మహానాడు ప్రతినిధులు కోరారు. రిజర్వేషన్ల అమలులో ఎలాంటి అన్యాయం జరగకుండా, అర్హులైన అభ్యర్థులకు సముచిత అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం స్పందించాలని పేర్కొన్నారు. తమ వినతిని సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, నిబంధనల ప్రకారం పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను కోరారు.

వినతిపత్రం అందజేసిన మాల మహానాడు నాయకులులి

ఈ కార్యక్రమంలో మాల మహానాడు గౌరవ సభ్యులు, రిటైర్డ్ ఎం ఈ ఓ ప్రభాకర్ రావు, మధిర పట్టణ మాల మహానాడు అధ్యక్షులు మోచర్ల సురేష్, మధిర నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షులు నల్లపు శేఖర్, గౌరవ సభ్యులు గండమాల ప్రసాద్, రెంటపల్లి ఫ్రాన్సిస్, జూపూడి వెంకటేశ్వరరావు, గొల్లముచ్చు రమేష్, యమాల ప్రకాష్, రిటైర్డ్ ఎంప్లాయీస్ అధ్యక్షులు అధూరి అబ్రహం, వేల్పుల శ్రీనివాసరావు, రామాల సురేష్, వేల్పుల శివ తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు ప్రతినిధులు తమ డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సామాజిక న్యాయం జరిగేలా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రాయపట్నం గ్రామంలో జాతీయ పత్తి ఉత్పాదకత మిషన్‌పై రైతులకు శిక్షణ మరియు యాసంగి సాగుపై అవగాహన




**మధిర అక్టోబర్ 17(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర మండలం రాయపట్నం గ్రామంలో జాతీయ పత్తి ఉత్పాదకత మిషన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయిదీక్షిత్ రైతులకు పత్తి పంటలో ఆధునిక సాగు పద్ధతులు, ఉత్పాదకత పెంపు, సమగ్ర సస్యరక్షణ మరియు యాసంగి పంటల సాగుకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. లిఅధిక సాంద్రత పత్తి సాగు లి ఈ విధానంలో పత్తిని 90 ఐ 15 సెం.మీ. దూరంతో సాగు చేయడం ద్వారా నిర్ణీత విస్తీర్ణంలో మొక్కల సంఖ్యను పెంచవచ్చని మండల వ్యవసాయ అధికారి వివరించారు. మొక్కల ఎత్తు, పెరుగుదలను నియంత్రించేందుకు పంట దశను బట్టి 40 మరియు 60 రోజుల సమయంలో వ్యవసాయ శాఖ సిఫార్సుల మేరకు వృద్ధి నియంత్రకాల వినియోగం గురించి వివరించారు. పంటను ఒకేసారి కోతకు అనుకూలంగా నిర్వహించడం ద్వారా కోత ఖర్చులను తగ్గించుకునే అవకాశం ఉందని తెలిపారు.

ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం, నీటి లభ్యతలో మార్పులు సంభవించే అవకాశం ఉన్నందున రైతులు యాసంగి సాగుకు ముందస్తు ప్రణాళికతో సిద్ధం కావాలని మండల వ్యవసాయ అధికారి సాయిదీక్షిత్ సూచించారు. అధిక నీటి అవసరం ఉన్న పంటల సాగును నీటి లభ్యతకు అనుగుణంగా పరిమితం చేసుకొని, తక్కువ నీటితో పండించే పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.

రైతులు తమ భూముల స్వభావం, అందుబాటులో ఉన్న నీటి వనరులు మరియు స్థానిక వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని శనగ, పెసర, మినుము వంటి తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను అనుకూలతను బట్టి సాగు చేయాలని సూచించారు. నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ సాగు ఖర్చులను తగ్గించుకోవాలని, పంటల ఎంపికలో వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోపి, ఆత్మ డైరెక్టర్ గోపాల్ రావు, మండల వ్యవసాయ అధికారి సాయిదీక్షిత్, వ్యవసాయ విస్తరణ అధికారి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు





**మధిర అక్టోబర్ 17(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర లో దసరా శరన్నవరాత్రుల సందర్భంగా మధిర పట్టణంలోని లడక బజారు ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాన్ని శనివారం కాంగ్రెస్ నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రుల్లో భాగంగా మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శించుకోవడం కన్నుల పండుగగా ఉందని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నవరాత్రుల సందర్భంగా అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి, ప్రతిరోజూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను కాంగ్రెస్ నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

అమ్మవారి దర్శనం చేసుకున్న వారిలో కాంగ్రెస్ నాయకులు సూరంశెట్టి నాగభూషణం, సూరంశెట్టి కిషోర్, కర్నాటి రామారావు, నాగరాజు, బహటం శ్రీనివాసరావు, బహటం వనజ, రామారావు కిరణ్, రాము తదితరులు ఉన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో అంబటి







**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** నాగులవంచ గంగపుత్ర సంఘం వద్ద ఏర్పాటుచేసిన శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం రాత్రి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్రావు, విశ్రాంత ఉపాధ్యాయులు అంబటి శాంతయ్య, బిజెపి మండల అధ్యక్షుడు కొండ గోపి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక గ్రామసభ నిర్వహించిన పింజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్

- కరువును తరిమేద్దాం ఇంటింటా ఇంకుడు గుంతలు నిర్మిద్దాం!
- గ్రామసభలో నీటి సంరక్షణపై దిశానిర్దేశం చేసిన సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్
- నీటి వృథాను అరికట్టాలి ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి



**షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి,అక్టోబర్ 17:**నీటి సంరక్షణతోనే భవిష్యత్తుకు భరోసా కల్పించవచ్చని కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరూ నీటి పొదుపుపై దృష్టి సారించాలని కొత్తూరు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు పెంజర్ల గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ సూచించారు పెంజర్ల గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో నీటి సంరక్షణ ఇంకుడు గుంతల నిర్మాణం గ్రామాభివృద్ధి తదితర అంశాలపై గ్రామస్తులకు దిశానిర్దేశం చేశారు ప్రస్తుత కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నీటిని వృథా చేయకుండా జాగ్రత్తగా వినియోగించాలని ఎర్రోళ్ల జగన్ సూచించారు వర్షపు నీటిని వృథాగా బయటకు వెళ్లనివ్వకుండా ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని కోరారు ఇంకుడు గుంతల ద్వారా వర్షపు నీరు భూమిలోకి ఇంకి భూగర్భ జలమట్టం పెరిగేందుకు దోహదపడుతుందని వివరించారు భవిష్యత్తులో నీటి ఎద్దడి సమస్యను తగ్గించేందుకు ప్రతి కుటుంబం నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ప్రకృతి వనరులను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత నీటి ప్రతి చుక్కను పొదుపుగా వినియోగిస్తూ వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు గ్రామస్తులందరూ కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ శాంతన్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి గౌస్,వార్డు సభ్యులు భారతమ్మ,కాటం రమాదేవి, కటికి మై బూజి,కె వేదాంత చారి, అర్బాస్,మంద మాధవి,ఆర్ రాములు. ఆకనపల్లి మాధవ్,డీలర్ మామిడి రాజేందర్ రెడ్డి,నార్త్ కో ట్రస్ట్ ఉపాధ్యాయురాలులు,అంగన్వాడీలు, ఇంద్రమ్మ ఆశా వర్కర్స్,కోళ్ల లక్ష్మి, ఎక్కల లక్ష్మమ్మ,గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# మొక్కలు నాటిన బిజెపి నాయకులు..



**మధిర అక్టోబర్ 17(సికె న్యూస్)ప్రతినిధి.**మధిర లో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు శాసనాల సాయిరాం జిల్లా మొత్తం సేవా సంకల్ప కార్యక్రమంలో పిలుపులో భాగంగా మధిర యువమోర్చా అధ్యక్షులు మాదిరాజ్ సాయిరాం ఆధ్వర్యంలో జిల్లా యువ మోర్చా కార్యదర్శి దుగ్గిదేవర మణికంఠ మరియు మధిర టౌన్ అధ్యక్షులు శివరాజ్ సుమంత్ సారధ్యంలో 17వ వార్డు 18 వ వార్డు డివిజనల్ లో సాయిబాబా టెంపుల్ అయ్యప్ప స్వామి టెంపుల్ పరిసర ప్రాంతాలలో పూల మొక్కలు పండ్ల మొక్కలు నీడనిచ్చే గానుగ మొక్కలు నాటే కార్యక్రమానికి ఖమ్మం జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరరావు దీూా1 మధిర నియోజకవర్గం ఇంచార్ ముఖ్య అతిథిగా పాల్గొని మరో జిల్లా కార్యదర్శి కొంచెం కృష్ణారావు మరియు జిల్లా ఎమ్మెల్సీ కో కన్వీనర్ చిలి వేరు సాంబశివరావు మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం భవాని కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరరావు మధిర మున్సిపాలిటీ అన్ని డివిజనల్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సంఘటనగా పని చేయాలని నరేంద్ర మోడీ 25 సంవత్సరాల పరిపాలన సందర్భంగా దేశం మొత్తం కూడా పచ్చదనంతో పరిశుభ్రంగా పంటలు పండాలంటే వర్షాలు కురవాలి మొక్కలు నాడడం వల్ల సకాలంలో వర్షాలు కురుస్తాయని రైతులు పంటలు పండిస్తారని దేశానికి వెన్నుముక రైతే రైతు బాగుంటే దేశం సుభిక్షంగా ఉంటుందని కాబట్టి భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఆధ్వర్యంలో ఈ బృహత్కర కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ మండల కమిటీ టౌన్ కమిటీ భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ మోర్చాలకు చెందిన అందరూ కలిసికట్టుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది . ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు దోర్నాల రవీందర్ మధిర ఎస్టీ మోర్చా అధ్యక్షులు బొడ్డు రామకృష్ణ మధిర ప్రధాన కార్యదర్శులు టౌన్ చక్రవర్తుల వరదరాజన్ బియ్యవరపు రామకృష్ణ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు డివిఎన్ సోమేశ్వరరావు బిజెపి యువ మోర్చా నాయకులు దాసరి సాయికుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది

# షాద్‌నగర్‌లో ఘనంగా మహాలక్ష్మి దేవి అలంకరణ

శ్రీ రుద్రాక్ష శివ హనుమాన్ దేవాలయంలో ఏడో రోజు ప్రత్యేక పూజలు



**సి కే న్యూస్ షాద్ నగర్ :అక్టోబర్ 17:**షాద్‌నగర్: పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఉన్న శివ హనుమాన్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ రుద్రాక్ష శివ హనుమాన్ దేవాలయంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఏడో రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటలకు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, అభిషేకం, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి హారతులు ఇచ్చారు. మహాలక్ష్మి దేవి అనుగ్రహంతో భక్తులందరికీ అష్టైశ్వర్యాలు, సకల సంపదలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆలయ నిర్వాహకులు ఆకాంక్షించారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం 8 గంటలకు అమ్మవారికి అభిషేకం, గౌరీ పూజ తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాలనీవాసులు, ప్రముఖులు, అమ్మవారి భక్తులు, భజన మండలి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.ద

## పెద్దతాండలో ఉచిత విత్తనాల పంపిణీసర్పంచ్ యం. నార్య నాయక్



**మల్దకల్ అక్టోబర్ 17:** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం మండలం పెద్దతాండ, గ్రామంలో రైతులకు వ్యవసాయంలో అండగా నిలిచేందుకు పెద్దతాండ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా మినుములు, జొన్న విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యం. నార్య నాయక్ రైతులకు విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, "వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. నీటి లభ్యత తక్కువగా ఉన్న పరిస్థితుల్లో ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇచ్చి, వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటలను ఎంపిక చేసుకోవాలి" అని సూచించారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఉచిత విత్తనాలు పంపిణీ చేస్తున్నామని, అవసరమైన రైతులు గ్రామపంచాయతీ కార్యాలయంలో విత్తనాలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యం. బిక్య నాయక్, వ్యవసాయ శాఖ ఏఈఓ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యం

- నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పనిచేయాలి
- రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, ఎమ్మెల్యే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 17:**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. ఉమ్మడి పాలమూరు -- రంగారెడ్డి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి విజయానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. శనివారం మహబూబ్‌నగర్ పట్టణంలోని బృందావన్ గార్డెన్స్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డికి మద్దతుగా నిర్వహించిన ఈ సమావేశానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పాటు రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే మన్నె శ్రీనివాస్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, సంపత్‌కుమార్, శివసేన రెడ్డి, సరితా తిరుపతయ్య, మైనారిటీ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ చరిత్రలోనే ఇంత ముందుగా ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటించడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. అభ్యర్థిని ముందుగానే ప్రకటించడం వెనుక కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వ్యూహాన్ని నాయకులు, కార్యకర్తలు అర్థం చేసుకోవాలని సూచించారు. పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకునేలా పార్టీ శ్రేణులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం చేయడం సరికాదని ఎమ్మెల్యే అన్నారు. దేశ రాజకీయాల్లో మార్పు వస్తోందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కేశంపేట మండల బీజేపీ అధ్యక్ష పదవిపై కర్రెడ్ల నరేందర్ రెడ్డి ఆశలు

నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలకు పార్టీ గుర్తింపు ఇవ్వాలి!



**సి కే న్యూస్ షాద్ నగర్ :అక్టోబర్ 17:**కేశంపేట మండల బీజేపీ అధ్యక్ష పదవి కోసం పార్టీ సీనియర్ నాయకుడు, క్రియాశీలక కార్యకర్త కర్రెడ్ల నరేందర్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఎన్నో సంవత్సరాలుగా పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తూ, పూర్తి సమయాన్ని పార్టీ కార్యక్రమాలకే కేటాయిస్తున్న నరేందర్ రెడ్డి మండల అధ్యక్ష పదవిపై ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ సిద్ధాంతాల పట్ల అచంచలమైన నిబద్ధతతో, క్షేత్రస్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేస్తూ, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న ఆయనకు మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలని పార్టీ శ్రేణులు ఆశిస్తున్నాయి. గతంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలోనూ ఆయన కీలక పాత్ర పోషించి, పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేశారు.

పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు పదవులు దక్కాలి.. పదవుల కోసం పనిచేసే వారికి కాదు! ఎన్నో రోజులుగా పార్టీ కోసం శ్రమిస్తూ, వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ ప్రయోజనాలకే ప్రాధాన్యతనిస్తున్న నిబద్ధత కలిగిన కార్యకర్తల సేవలను నాయకత్వం గుర్తించాల్సిన అవసరం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

పార్టీ కష్టకాలంలో అండగా నిలిచిన కార్యకర్తలకు తగిన గుర్తింపు లభించినప్పుడే క్షేత్రస్థాయిలో పార్టీ మరింత బలోపేతమవుతుంది. కేవలం పేర్లను, పలుకుబడిని కాకుండా పార్టీ కోసం చేసిన సేవలను, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చూపిన చొరవను, ప్రజల్లో ఉన్న సంబంధాలను పరిగణనలోకి తీసుకొని అధ్యక్ష పదవికి ఎంపిక చేయాలని ఆశాభావం వ్యక్తమవుతోంది.నిబద్ధతకు గుర్తింపు.. కష్టానికి ప్రతిఫలం.. కర్రెడ్ల నరేందర్ రెడ్డికి అధ్యక్ష బాధ్యతలు దక్కేనా? అన్న ఆసక్తి కేశంపేట మండల బీజేపీ శ్రేణుల్లో నెలకొంది. పార్టీ కోసం నిరంతరం పనిచేసే నిజాయితీ గల కార్యకర్తల సేవలను బీజేపీ నాయకత్వం గుర్తించి, తగిన బాధ్యతలు అప్పగిస్తుందని నరేందర్ రెడ్డి ఆశిస్తున్నారు.

# వాసంశెట్టి అనసూయమ్మ పెద్దకర్మ - మున్నూరు కాపు సంఘం తరపున ఘన నివాళులు



**మధిర అక్టోబర్ 17(సికె న్యూస్)ప్రతినిధి.**మధిర మండలం దెందుకూరు దగ్గరలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో మధిర పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, మాజీ సర్పంచ్ వాసంశెట్టి కోటేశ్వరరావు, వాసంశెట్టి వెంకటేశ్వర్లు గార్ల తల్లిగారైన వాసంశెట్టి అనసూయమ్మ గారి పెద్దకర్మ కార్యక్రమం శనివారం జరిగింది.

ఈ కార్యక్రమానికి మున్నూరు కాపు సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మధిర, ఎర్రుపాలెం, బోనకల్ మండలాల నుండి తరలివచ్చిన నాయకులు ముందుగా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అనసూయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనసూయమ్మ ఆదర్శవంతమైన జీవితం గడిపి కుటుంబానికి, సమాజానికి ఎంతో సేవ చేశారని, ఆమె మృతి కుటుంబానికి తీరని లోటని నాయకులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు నియోజకవర్గ అధ్యక్షులు ఆళ్ల కృష్ణ, జిల్లా గౌరవ ఉపాధ్యక్షులు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు, మధిర టౌన్ అధ్యక్షులు దేవిశెట్టి కృష్ణ, కార్యవర్గ సభ్యులు పసుపులేటి సత్యనారాయణ, జున్ను సుదర్శన్, రామిశెట్టి శ్రీనివాసరావు, మత్తి నాగేశ్వరరావు, మానేడి సంపత్, యూత్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇల్లూరి నవీన్, ఎర్రుపాలెం మండల నాయకులు కత్తి రవి, కోటపాటి పాండురంగారావు, కామిశెట్టి బాబు, వెంకట్, నారాయణ, సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ చిన్నాపురం శ్రీకృష్ణ నగర్ కాలనీలో ఘనంగా దేవి నవరాత్రులు



కొమ్మరాజుల వెంకటేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**సి.కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ చిన్నాపురం శ్రీ కృష్ణ కాలనీ లో ఘనంగా శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని కొమ్మరాజుల వెంకటేష్ దంపతులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు అన్న ప్రసాద్ ని స్వీకరించారు ఈ సందర్భంగ కొమ్మరాజుల వెంకటేష్ మాట్లాడుతూ అన్ని దానాల కల్లా అన్నదానం గొప్పదని అమ్మవారి కృపాకటాక్షాలు మనందరిపై ఉండాలని ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలిగి ఉండాలని మనస్పూర్తిగా తెలియజేశారు

ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మేకల కావ్య, మాజీ కార్పొరేటర్ పల్లెపు రవి, బండ కింద ప్రసాద్, బోయినపల్లి నరసింహ, మేకల భార్గవ్,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఆధ్యాత్మిక భక్తి భావంతో దేవి శరన్నవరాత్రోత్సవాలు

- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
- దూసకల్ లో దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 17:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం దూసకల్ గ్రామంలో దేవి నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు పాల్గొన మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో భక్తుల్లో ఆధ్యాత్మిక భక్తి భావం సంతరించుకోగా,దేవి,శరన్నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.షాద్ నగర్ నియోజకవర్గంలోని ఫరుక్ నగర్ మండలం దూసకల్ గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు సుఖ,సంతోషాలుతో ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలతో సిరిసంపదలు కలగాలని అమ్మవారిని ప్రార్థిస్తూ ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనిత రఘునాథ్ యాదవ్,పోమాలపల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ మురళీధర్ రెడ్డి,కాంటెస్టెడ్ కౌన్సిలర్ రాజేందర్ సింగ్,మాజీ ఉప సర్పంచ్ వి.శివకుమార్ యాదవ్ నాయకులు భాగం కృష్ణయ్య, చౌలపల్లి కృష్ణా రెడ్డి, రాజు గౌడ్,కమ్మరి శ్రీను, శివ,కారే ప్రకాశ్, కారే గణేష్, కావాలి అశోక్, చాట్ల శివ, వెంకట్ రెడ్డి, భాగం కుమార్, వంశీ, విష్ణు వర్ధన్ రెడ్డి, కుమ్మరి రాజు, జయసింహ రెడ్డి, వంశీ,శరత్ తదితరులు పాల్గొన్నారు

## షాద్నగర్ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం

- మద్యం మత్తులో కారు నడిపినట్లు ఆరోపణలు.. రెండు బైకులను ఢీకొట్టి పల్టీలు కొట్టిన కారు
- ఒకరు మృతి.. ముగ్గురికి గాయాలు
- సర్దార్నగర్ వద్ద ఇద్దరిని ఢీకొట్టి.. షాద్నగర్ శివారులో మరో ప్రమాదం



**సి కే న్యూస్ షాద్ నగర్ :అక్టోబర్ 17:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణ శివారులోని పరిగి రోడ్డులో శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా దూసుకొచ్చిన కారు రెండు బైకులను ఢీకొట్టి పల్టీలు కొడుతూ రోడ్డుపక్కన ఉన్న చెట్ల పొదల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న వ్యక్తి మృతి చెందగా, బైకులపై ప్రయాణిస్తున్న ముగ్గురు గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

స్థానికుల కథనం ప్రకారం.. కారు డ్రైవర్ ఉదయాన్నే మద్యం సేవించి అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడిపినట్లు ఆరోపణలు ఉన్నాయి. కారులో మద్యం బాటిల్ కూడా కనిపించినట్లు స్థానికులు తెలిపారు. తొలుత సర్దార్నగర్ వద్ద కక్కులూరు గ్రామానికి చెందిన ఇద్దరు ప్రయాణిస్తున్న బైక్ను కారు ఢీకొట్టింది. అనంతరం షాద్నగర్ వైపు దూసుకొచ్చిన అదే కారు పట్టణ శివారులో మరో బైక్ను ఢీకొట్టింది. ఈ క్రమంలో అదుపుతప్పి పల్టీలు కొడుతూ చెట్ల పొదల్లోకి దూసుకెళ్లి ఆగిపోయింది.

### అంబులెన్స్ కోసం ఎదురుచూపులు.. విషాదాంతం

ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించారు. షాద్నగర్ శివారులో గాయపడిన వ్యక్తి కోసం 108 అంబులెన్స్కు సమాచారం అందించగా, సర్దార్నగర్ వద్ద జరిగిన ప్రమాదంలో గాయపడిన వారిని తరలించేందుకు అంబులెన్స్ అప్పటికే అక్కడికి వెళ్లినట్లు స్థానికులు తెలిపారు. ఈలోగా తీవ్ర గాయాలతో ఉన్న కారు ప్రయాణికుడు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.

ఒకే కారు వరుసగా రెండు బైకులను ఢీకొట్టడం, చివరకు చెట్ల పొదల్లోకి దూసుకెళ్లడం స్థానికంగా కలకలం రేపింది. అయితే, అంబులెన్స్ చేరుకునే సమయానికి సంబంధించిన పూర్తి వివరాలు, మృతికి గల ఖచ్చితమైన కారణాలు అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది.

### పోలీసుల దర్యాప్తు

సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మృతదేహాన్ని కూడా ఆసుపత్రికి తరలించారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది. ప్రమాదానికి మద్యం సేవించి వాహనం నడపడమే కారణమా, అతివేగం వల్ల ప్రమాదం జరిగిందా అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.మద్యం సేవించి వాహనం నడపడం ఒక్కరి ప్రాణాలకే కాదు, రోడ్డుపై ప్రయాణించే అమాయకుల ప్రాణాలకూ ముప్పుగా మారుతుందనే విషయాన్ని ఈ ఘటన మరోసారి గుర్తుచేస్తోంది.

# రైతుల పంటలను కాపాడాలి..

- వ్యవసాయ శాఖ అధికారుల చేత పంటల నష్టంపై సమగ్ర సర్వే చేపట్టాలి
- నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి..
- బీజేపీ రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్



**షాద్నగర్ నియోజకవర్గం సి కే న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 17:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం వివిధ మండలాల్లో గ్రామాల రైతుల పంటలు ఎండిపోకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని బీజేపీ రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈరోజు వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, గ్రామాల వారీగా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, రైతులు సాగు చేసిన పంటల పరిస్థితిపై సమగ్ర సర్వే నిర్వహించాలని కోరారు. ఏ గ్రామంలో ఎన్ని ఎకరాల్లో పంటలు సాగు చేశారు, ఎక్కడ నీటి కొరత ఉంది, ఎన్ని ఎకరాల్లో పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందనే వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందించాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకొని, పంటలు ఎండిపోకుండా ప్రతి ఎకరానికి అవసరమైన నీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయానికి సరిపడా నిరంతర విద్యుత్ సరఫరా కల్పించి, రైతులు సాగు చేసిన పంటలను కాపాడేందుకు అధికారులు బాధ్యతతో పనిచేయాలని అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా లేదా నీటి కొరత, విద్యుత్ సమస్యల వల్ల పంట నష్టం జరిగితే, నష్టాన్ని క్షేత్రస్థాయిలో అంచనా వేసి, అర్హులైన రైతులకు నిబంధనల ప్రకారం తగిన పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులు అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తున్నారని, చివరి దశలో పంటలు ఎండిపోతే వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. అందువల్ల ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకొని పంటలను కాపాడటంతో పాటు, నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు విజయ్ భాస్కర్, మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, కొత్తూరు మండల్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు అత్తాపూర్ మహేందర్ రెడ్డి, కడియాల కుంట సర్పంచ్ రాజు నాయక్, సీనియర్ నాయకులు బోయ శంకర్, కుడుముల బాలరాజ్, కృష్ణ యాదవ్, ప్రశాంత్ గౌడ్, గణేష్ నాయక్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని ఎంపీడీవో కార్యాలయంలో అంగన్వాడీ టీచర్ల బతుకమ్మ సంబరాలు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలు చింతకాని మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని అంగన్వాడీ టీచర్లు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ సందడి చేశారు. పూల పండుగ విశిష్టతను చాటుతూ సంప్రదాయబద్ధంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకలతో ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ శాఖ సెక్టార్ సూపర్వైజర్లు, తహసీల్దార్ (ఎంఆర్ఓ), ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శిలు , మండలంలోని అంగన్వాడీ టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్స్,తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేతకు సహకరించండి

**జేఏసి నేతల ఆధ్వర్యంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం**

**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :**

జవహర్ నగర్ డంపింగ్ యార్డు గత 25 ఏండ్లుగా గ్రేటర్ హైదరాబాద్ నగరంలోని ఒకకోటి యాభై లక్షల మంది విసర్జించే రోజుకు పదిటన్నుల వ్యర్థాలను స్వీకరిస్తున్న రాంకీ డంపింగ్ యార్డు దాని కాలపరిమితి ముగిసిపోయినప్పటికీ, అక్రమంగా చెత్తను తరలించి, పరిసర ప్రాంత కాలనీలు, గ్రామాల ప్రజలకు తీవ్రమైన పర్యావరణ, ఆరోగ్య సంక్షోభాన్ని కలిగిస్తోందని జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాటకమిటిలోని బాగస్వామ్య సంస్థలకు చెందిన నేతలు శనివారం రోజు మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి 2026, అక్టోబర్-17న బోయినపల్లి, పార్టీ కార్యాలయంలో వినతిపత్రాన్ని సమర్పించారు. భూగర్భ జలాలు కలుషితమవడం, గాలి కాలుష్యం, దుర్వాసన, మీథేన్ వాయువు అధికంగా విడుదల కావడం వల్ల వేలాది మంది ప్రజలు శ్వాసకోశ, చర్మ, క్యాన్సర్ తదితర ఇతర తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని గుర్తుచేశారు. అనేక మంది అర్ధాంతరంగానే అకాల మరణాలకు గురౌతున్నారని పేర్కొన్నారు.

ఈ పరిస్థితిపై గతంలో అనేక పలు శాస్త్రీయ అధ్యయనాలు, నిపుణుల కమిటీలు మరియు సంబంధిత సంస్థల నివేదికలు కూడా ధృవీకరించాయనే విషయాన్ని కూడ గుర్తుచేశారు.

ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజాపతినిధిగా ప్రభుత్వంతో, సంబంధిత అధికారులతో చర్చించి, డంపింగ్ యార్డు ప్రభావిత సుమారు 30 లక్షలమంది ప్రజల జీవించే హక్కును కాపాడాలని విజ్ఞప్తి చేశారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డును వెంటనే ఎత్తివేసి, శాశ్వతంగా మూసివేతకు, శాస్త్రీయ పద్ధతిలో పర్యావరణ పునరుద్ధరణ చేపట్టేలా వత్తిడి తేవాలని కోరారు. భూగర్భ జలాలు, గాలి కాలుష్య నియంత్రణకు ప్రత్యేక కాలుష్య నియంత్రణ ప్రణాళిక అమలు చేసి, బాధిత ప్రాంతాల ప్రజలకు ప్రత్యేక వైద్య శిబిరాలతో ఉచిత ఆరోగ్య పరీక్షలు, అవసరమైన వైద్య సేవలను, పరిశుభ్రమైన మంచినీటిని ఉచితంగా అందించేలా చూడాలని అన్నారు. ప్రజల ఆరోగ్యం, జీవించే హక్కును కాపాడే అత్యంత ప్రాధాన్యత కలిగిన సమస్యగా పరిగణించి, ప్రభుత్వం వెంటనే స్పందించి, తక్షణ చర్యలు తీసుకునేలా మీ వంతు సహకారం అందించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కోరిన వారిలో జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాటకమిటి(జేఏసి) చైర్మెన్, ఐ.ఎఫ్.టి.యు. షేక్ షావలి, కన్వీనర్, సిపిఐ ఉమామహేష్, కమిటీ గౌరవ సలహాదారులు, మాజి ఉపసర్పంచ్ రావల్ కోల్ నర్సింహ్మా గౌడ్, కోశాధికారి, ఐ.ఎఫ్.టి.యు. పి శివబాబు, కో కన్వీనర్స్ సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ గడ్డం సదానందం, మాజీ కార్పొరేటర్ శాంతినగర్ ఎ.సుబ్రహ్మణ్యం, పికెఎం రాజానర్సింహ్మా, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ మహ్మద్ పాషామియా, యాప్రాల్ కాంగ్రెస్ చిందం శ్రీనివాస్, శోభ, బి.ఎన్.ఆర్.కె.ఎస్. సూర వెంకటయ్య, పిడిఎం చంద్రమౌళి, టి.ఆర్.వి.ఎస్. మోనార్ దుర్గాప్రసాద్, పిఓడబ్ల్యూ(విముక్తి) గడిపె సునీత, సిఎంఎస్ జయ, పిఓడబ్ల్యూ జయసుధ, ఏ.ఆర్.కె.ఎస్.ఎస్. కుమార్, ఆర్టిఫిషియల్ ఇంగ్లీష్ శ్రావణ్ కుమార్, ముస్లిం వెల్ఫేర్ టి.కాలేషా తదితరులు ఉన్నారు. డంపింగ్ యార్డు ప్రభావిత ప్రాంతాలకు చెందిన మెజారిటీ ప్రజలు రోడ్లమీదకు వస్తేనే డంపింగ్ యార్డు ఎత్తివేతకు మార్గం సుగుమం అవుతుందని, అర్జీలు, వినతిపత్రాల ద్వారా డంపింగ్ యార్డు సమస్య పరిష్కారం కాదని జేఏసి నేతలకు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మెజార్టీ ప్రజలు రోడ్లమీదకు వస్తేనే డంపింగ్ యార్డ్ ఎత్తివేతకు సుగమం అవుతుందని ఆ దిశగా ప్రజలు ముందుకు వచ్చినప్పుడు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రకటించారు.

## పెండింగ్ లో ఉన్న అక్రిడేషన్ కార్డులు సత్వరమే మంజూరు చేయాలి

**టి యు డబ్ల్యూ జే (టి జే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**

**జిల్లా కలెక్టర్ కు టి జె ఎఫ్ జర్నలిస్టుల బృందం వినతి**

**సి కే న్యూస్ ఖమ్మం. అక్టోబర్ 16:** ఖమ్మం జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు రెండవ విడతలో విడుదల కావలసిన అక్రిడేషన్ కార్డులను సత్వరమే మంజూరు చేయాలని టి యు డబ్ల్యూ జే (టి జే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు డిమాండ్ చేశారు. లఖమ్మం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ను టి జే ఎఫ్ జర్నలిస్టుల బృందం శుక్రవారం కలిసి అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ... పెండింగ్ లో ఉన్న పెద్ద పత్రికలు, మీడియం, చిన్న పత్రికలు, అదేవిధంగా కేబుల్ చానల్స్, డెస్క్ జర్నలిస్టులకు మంజూరు కావాల్సిన అక్రిడేషన్ కార్డులను సకాలంలో ఇవ్వకుండా ఐ అండ్ పి ఆర్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, అక్రిడేషన్ కమిటీ సమావేశంలో తీర్మానం చేసిన కూడా ఇంతవరకు కార్డులు ఇవ్వకుండా జర్నలిస్టులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. దాదాపు జిల్లాలో 290 కి పైగా అక్రిడేషన్ కార్డులు ఇంకా మంజూరు కావాల్సి ఉందని, అనేక ఆటంకాలు సృష్టిస్తూ కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ.. పెండింగ్ లో ఉన్న అక్రిడేషన్ కార్డులను సత్వరమే మంజూరు చేయాలని అక్కడే ఉన్న డిపిఆర్ఓ గౌస్ పాషా ను ఆదేశించారు. కాలయాపన చేయకుండా సకాలంలో అక్రిడేషన్లు ఇవ్వాలని, కేబుల్, డెస్క్ జర్నలిస్టులకు, అదేవిధంగా బిగ్ పేపర్లకు, మీడియం, స్మాల్ పేపర్లలో ఇంకా పెండింగ్ లో ఉన్న వారందరికీ తక్షణమే అక్రిడేషన్లు మంజూరు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, మందుల ఉపేందర్, ప్రశాంత్ రెడ్డి, భాస్కర్, మందటి వెంకటరమణ, అక్రిడేషన్ కమిటీ సభ్యులు ఫోటోగ్రాఫర్ రాజు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కి గోపి,ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు,పానకాలరావు, ప్రభాకర్ రెడ్డి, పులి శ్రీను,జీవన్ రెడ్డి, రేపాక యాదగిరి, నగర కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు యలమందుల జగదీష్, కరీష అశోక్, జిల్లా నాయకులు మోహన్, కె.వి, సాయి, కళ్యాణ్, నాగరాజు, తిరుపతిరావు, ఉల్లోజు రమేష్, గౌరీ శంకర్ , ఈసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, నరేష్ ,మహిళ ప్రతినిధులు రోజా, మాధవి, కిరణ్మయి, రవి, పెంటి వెంకటేశ్వర్లు, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లికట్ట అంబ భవానీ మాత ఆలయంలో ఏడో రోజు లక్ష్మీదేవి అలంకారం

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు




**సి.కె. న్యూస్, షాద్నగర్ । అక్టోబర్ 17:** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్నగర్ మండలం ఎల్లికట్ట గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ అంబ భవానీ మాత ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు శనివారం అమ్మవారు లక్ష్మీదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

ఈ సందర్భంగా ఆరో రోజు అభిషేక కార్యక్రమంలో వంగ శంకర్ రెడ్డి, రఘు గౌడ్, ఆర్ల యాదయ్య, జకుల సురేష్, శశికాంత్ రెడ్డి పాల్గొని అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. శరన్నవరాత్రి ఉత్సవాలతో ఎల్లికట్ట అంబ భవానీ మాత ఆలయం భక్తులతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని భక్తులు ప్రార్థించారు.

## శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న సరిత తిరుపతయ్య

కంచుపాడు ఎల్లమ్మ ఆలయంలో గాయత్రీ దేవికి ప్రత్యేక పూజలు



**ఉండవల్లి, అక్టోబర్ 17:** జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలం కంచుపాడు గ్రామంలోని ఎల్లమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ కార్పొరేషన్ చైర్పర్సన్ సరిత తిరుపతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా, మండల, పట్టణ స్థాయి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.